
ఓం నమో నారసింహాయ



మోహన్‌పబ్లికేషన్స్
కోటగుమ్మం, రాజమహేంద్రవరం



శుక్లాంబరధరం విష్ణుం
శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయేత్
సర్వవిఘ్నోప శాంతయే



ఉగ్రం వీరం మహావిష్ణుం
జ్వలంతం సర్వతోముఖం
నృసింహం భీషణం భద్రం
మృత్యు మృత్యుం నమామ్యహం



లక్ష్మీం క్షీర సముద్రరాజ తనయాం

శ్రీరంగధామేశ్వరీం

దాసీభూత సమస్త దేవ వనితాం

లోకైక దీపాంకురాం

శ్రీమన్మంద కటాక్ష లబ్ధ విభవత్

బ్రహ్మేంద్ర గంగాధరాం

త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం

వందే ముకుంద ప్రియాం

ॐ

ఎవ్వనిచే జనించు జగ
మెవ్వని లోపల నుండు లీనమై
ఎవ్వని యందు డిందు పర
మేశ్వరుడెవ్వడు మూల కారణం
బెవ్వడనాది మధ్యలయు
డెవ్వడు సర్వము దానెయైన వా
డెవ్వడు వాని నాత్మభవు
నీశ్వరునే శరణంబు వేడెదన్

-గజేంద్ర స్తుతి

(పోతన భాగవతం)

కృతజ్ఞతలు

'ఓం నమో శ్రీ నారసింహాయ' సంపుటాలు సంకలనం కావడానికీ, వెలుగు చూడడానికీ ఎందరో మహనీయులు సహాయ సహకారాలనందించారు. వారందరికీ నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

ముఖ్యంగా...

ఈ సంపుటాలు వెలుగు చూడడానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలనందించిన శ్రీ కె.ఆర్. పరమహంస, IAS (రి) గారికి,

అందుకు శాఖాపరంగా ఎంతో సహృదయతతో దోహదమిస్తున్న దేవాదాయశాఖ కమీషనర్ శ్రీ ఎ. కృష్ణారెడ్డిగారికీ, వారి సహోద్యోగ బృందాలకూ, ప్రత్యేకించి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, యాదగిరిగుట్ట, శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, సింహాచలంల కార్య నిర్వహణాధికారులకూ, వారి సిబ్బందికీ,

ఈ సంపుటం వ్రాతప్రతులను సరిచూసి సంస్కరించిన పూజ్యులు

పరంపర విశ్వంభర పీఠాధిపతులు ఆనందఘన డా. అరిపిరాల విశ్వం గారికి,

శ్రీ బి.కె.రావు, IAS (రి) గారికీ,

ప్రశాంతి నిలయం సంస్కృత పండితులు శ్రీ స్వామి శాస్త్రి గారికి,

ముఖచిత్ర కల్పన చేసిన శ్రీ బి. సత్యమూర్తి, చిత్ర కారులు శ్రీ రాంపాగారలకు, అనేక నృసింహాలయాలను దర్శించి, వాటి వివరాలను, ఫోటోలను నాకందించిన గుంటూరు వాస్తవ్యులు శ్రీ అరిశెట్టి సాయి ప్రసాద్ గారికి, ముఖ్యంగా అందంగా DTP చేయించి యిచ్చిన VSS Laser Grapphics అధినేత శ్రీ వై. వేంకటేశ్వరరావుగారికి, వారి సహాయక సిబ్బందికి, సకాలంలో చక్కగా ముద్రించి ఇచ్చిన Caxton Printers అధినేత శ్రీ వేంకటేశ్వరరావు గారికి, వారి సిబ్బందికి, ముద్రణలో సహాయ సహకారాలనందించిన శ్రీ టి. కేశవరావుగారికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

ఇంకా ఈ పవిత్ర గ్రంథ సంకలన, ప్రచురణ మహాయజ్ఞంలో తమవంతు సమిధలను ఉత్సాహంగా అర్పించిన వారు ఎందరో. వారందరిపైనా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పరిపూర్ణ కటాక్షం సదా వర్షించుగాక !

–సంకలన కర్త

ఇందులో......

ఉపక్రమణిక

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాలు మన రాష్ట్రంలోనూ, ఇతర రాష్ట్రాలలోనూ విరివిగా కనపడుతుంటాయి. రాముడు, కృష్ణుడు తరువాత ఎక్కువగా పూజలందుకొనే అవతార మూర్తి శ్రీ నారసింహమే అనవచ్చు.

శ్రీమన్నారాయణుని దశావతారాలు సుప్రసిద్ధం. అందులో నారసింహం నాల్గవది. సద్యోజాతమైన అవతారాలలో ఇది ఆఖరుది. సంకల్ప మాత్రంతోనే జన్మించినట్లే, సంకల్పమాత్రంతోనే శ్రీ నరసింహమూర్తి అంతర్థానమయాడు. సద్యోజాతం కాని మిగిలిన ఆరు అవతారాలు గర్భవాసం చేసి జనించాయి. ఉపాధిని విసర్జించి గతించాయి. అవతారాలలో మనిషి-జంతువు మిశ్రమ రూపం నారసింహమొక్కటే. భగవంతునికి గల సర్వశక్తిమతిత్వం, సర్వజ్ఞత్వం, సర్వాంతర్యామిత్వం అనే మూడు సామర్థ్యాలను ప్రకటితం చేసిన అవతారం కూడా ఇదొక్కటే. ఒకేసారి ఒకే చోట ఒకే సమయంలో ప్రహ్లాదునికి శాంతమూర్తిగానూ, హిరణ్యకశిపునికి ఉగ్రమూర్తిగాను గోచరించిన విలక్షణమైన అవతారం ఇది.

అవతారాలు అర్చామూర్తుల ననుగ్రహించడానికి వచ్చాయని చెబుతారు. కాని అర్చనా సౌలభ్యంకై అర్చామూర్తిని ప్రత్యక్షంగా అనుగ్రహించిన అవతారాలలో మొదటిది కూడా నారసింహమే. హిరణ్యకశిపుని వధించిన తరువాత నరసింహస్వామి క్షీరసాగర తీరానికి వెళ్ళి, అక్కడ తన మూర్తిని ప్రతిష్ఠించి, ఎనిమిది చక్రాల రథంపై (వైకుంఠానికి) పోయాడని మత్స్య పురాణం, హరివంశం చెబుతున్నాయి.

శ్రీ లక్ష్మీ నారసింహస్వామి అనుగ్రహాన్ని సంపాదించుకొనడానికి భక్తులనేక మార్గాలను అనుసరిస్తుంటారు. నరసింహాలయాలను దర్శించి, స్వామికి పూజ, సేవాదులు జరిపిస్తుండడం ఒక పద్ధతి. మంత్ర, యంత్ర, తంత్రాత్మకంగానూ, వ్రతం, జపం, నామస్మరణ వంటి విధానాలతోనూ, యజ్ఞ యాగాదుల ద్వారానూ, తాంత్రిక సాధనల రూపంగానూ, ఇతర ఉపాసనా పద్ధతుల ద్వారానూ సాధకులు స్వామి కటాక్షంకై కృషి సాగిస్తుంటారు. ఇందులో అన్నిగానీ, కొన్ని గానీ, లేక తన కనువైన ఏదో వొక మార్గాన్ని గాని సాధకుడు ఎంచుకొని, అనుసరించే ప్రయత్నం చేస్తాడు. సాధకుడు తానెంచుకొన్న మార్గాన్ని బాహ్యంగా పూజ, హోమాదులు ఆచరిస్తూ గానీ, మానసికంగా అంతర జపం, అంతరయాగం వంటివి చేస్తూగాని సాగించవచ్చు. స్వామి అనుగ్రహ ప్రాప్తికై అనుసరించ దగిన పద్ధతులు, మననం చేయదగిన మంత్రాలు, అనుష్ఠించదగిన తాంత్రిక విధానాలు మొదలైనవి అసంఖ్యాకంగా వున్నాయి. లభించినంతవరకు వానిని స్థాలీపులాక న్యాయంగా ఇక్కడ స్పృశించడం జరుగుతుంది.

నవవిధ భక్తి మార్గాలు

భగవదనుగ్రహ ప్రాప్తికై సాధకులనుసరించదగిన మార్గాల్లో ముందుగా పేర్కొన దగినవి ప్రహ్లాదుడు చెప్పిన నవ విధ భక్తి మార్గాలు. షిరిడీ సాయిబాబా ఈ తొమ్మిది భక్తి మార్గాలకు ప్రతీకలుగానే లక్ష్మిబాయికి తొమ్మిది రూపాయ నాణాలనిచ్చారు.

వ్యాస భాగవతం ఈ మార్గాల నిలా పేర్కొంటోంది :

“శ్రవణం, కీర్తనం, విష్ణోః
స్మరణం, పాదసేవనం,
అర్చనం, వందనం, దాస్యం,
సఖ్యం, ఆత్మనివేదనం.”

ఇందులో శ్రవణం శ్రవణేంద్రియ క్రియ; కీర్తనం వాచిక క్రియ; స్మరణం మానసిక క్రియ; పాదసేవనం హస్తక్రియ; వందనం శిరః క్రియ; దాస్యం కాయిక క్రియ; సఖ్యంలో అన్ని క్రియలకూ చోటుంది; ఆత్మనివేదనం భక్తి మార్గానికి పరాకాష్ఠ. కర్మేంద్రియాలూ, జ్ఞానేంద్రియాలూ పాలుపంచుకొనే భక్తి మార్గాలివి.

వ్యాసుని రచనను పోతనగారు భక్తి భావనతో రంగరించి, తన సహజ పాండిత్య ధోరణిలో రాశారు. సఖ్యం అన్న పదాన్ని ‘తను హృద్భాషల సఖ్యం’ గా అన్వయించి, అన్నిటి కన్న త్రికరణ శుద్ధి ముఖ్యమైంది కనుక దానిని ముందుంచారు. ఆత్మనివేదనం అంటే ప్రపత్తి. ఇది ‘దాసోహం’ ను సూచిస్తుంది. దానిని ఆత్మలో ఎరుకగా మార్చి ‘శివోహం’ మార్గానికి కూడా అన్వయించేలా విస్తరించారు. పాద సేవనాన్ని ‘సేవ’ గా మార్చి, సార్వజనీనం చేశారు. ‘స్మరణాన్ని’ ‘చింతనం’ గా మార్చి మరింత గాఢతనూ, వైశద్యాన్నీ చేకూర్చారు. ‘కీర్తనాన్ని’ ‘సంకీర్తనం’ (సంయక్ + కీర్తనం) గా చేసి సమగ్రతను సంతరించి పెట్టారు. నవవిధ భక్తి మార్గాలను అనుసరించడం ‘ఉత్తమం’ అని వున్నదానిని ‘భద్రం’ అని మార్చి, మరింత అర్థవంతం చేశారు. నవవిధ భక్తి మార్గాలే నాటికీ, నేటికీ స్వామి అర్చనాది విధానాలలో మార్గదర్శకంగానూ, వివరంగా అధ్యయనం చేసి ఆచరించదగినవిగానూ వున్నాయి.

తను హృద్భాషల సఖ్యం

తను అంటే శరీరాంగాలను వినియోగించి చేసే క్రియ. 'హృద్' - అంటే హృదయం, మనస్సు, అంతరంగం. 'భాష' అంటే వాక్కు. ఈ మూడింటికి 'సఖ్యం' వుండాలి. అంటే, మన ఆలోచనకూ, చెప్పేమాటకూ, చేసే పనికీ పొంతన వుండాలి. ఏది అనుకుంటున్నావో దానినే చెప్పు. లోన వొకటి అనుకొని, పైకొకటి చెప్పడం వంచన. ఏది చెబుతున్నావో, దానినే చేయి. ఒకటి చెప్పి మరొకటి చేయడం మోసం. ఇలా మానసిక, వాచిక, కాయిక క్రియల మధ్య తేడా లేని స్థితినే త్రికరణ శుద్ధి అంటున్నాం. ఇందులో ఆత్మవంచనకు గానీ, పరవంచనకు గానీ తావులేదు. సాధనలో త్రికరణ శుద్ధికి పెద్దపీట వేయాలి. శ్రీ రామకృష్ణ పరమహంస, మహాత్మాగాంధి వంటి పెద్దలు దీని ప్రాధాన్యత గురించి పదే పదే చెబుతుండేవారు.

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 'త్రికరణ శుద్ధి'ని మూడు హెచ్ (H) లుగా అభివర్ణించారు. 1. తలలో ఒక విషయాన్ని చింతించిన వెంటనే దానిని అమలు చేసే పనిని ఆరంభించరాదు. ఆ ఆలోచన సరైనదేనని నీ హృదయానికి సంతృప్తి కలిగినప్పుడే ఆచరించాలి. తల ఆలోచిస్తుంది. హృదయం వివేచిస్తుంది. చేయి ఆచరణలో పెడుతుంది. ఇలా తల (Head), హృదయం (Heart), చేయి (Hand), అంటే ఆలోచన, పరిశీలన, ఆచరణ వీటి సమన్వయమే త్రికరణ శుద్ధి అంటారు బాబా.

మనకు మూడు అవస్థలున్నాయి. 1. జాగ్రత్ 2. స్వప్న 3. సుషుప్తి అనేవి. సాక్షి చైతన్యం జగత్తుతో జాగ్రదవస్థలో - తన పొందు కోరుతుంది; స్వప్నంలో తన ముందు మారుతుంది; సుషుప్తిలో తన

యందు చేరుతుంది. జాగ్రదవస్థలో ప్రపంచం, మనం కలసి సహజీవనం చేస్తాం. కలలో మనముందే అంతా మారి పోతుండడం చూస్తాం. ఇక నిద్రలో అంతా మనలో లయం కావడాన్ని అనుభవిస్తాం. ఈ మూడు అవస్థల్లోనూ మూడు రకాలుగా వుండే సాక్షి చైతన్యం ఏక కాలంలో అన్ని అనుభవాలను సమన్వయ పూర్వకంగా దర్శించగల్గడం తురీయావస్థలో జరుగుతుంది. కనుక అధ్యాత్మ పరంగా 'త్రికరణ శుద్ధి' అదే!

'మ' అంటే మనస్సు. 'త్ర' అంటే (ప్రాణం), 'మ్' అంటే ప్రణవం అనగా దైవం. ఈ మూటిని సమాయుక్తం చేసేది 'మంత్రం'. మూడు సమైక్యం కావడం మంత్రసిద్ధి. అదే 'త్రికరణ శుద్ధి'.

శ్రీ రామకృష్ణ పరమహంస 'త్రికరణ శుద్ధి' ని ఆచరణలో చూపేవారు. ఒక రోజు రాత్రి ఆయనా, జోగీంద్రుడనే ఒక శిష్యుడు ఒక గదిలో పడుకొన్నారు. పక్క గదిలో శ్రీరామకృష్ణుల అర్థాంగి శారదామాయి పడుకొన్నారు. అర్ధరాత్రివేళ జోగీంద్రునికి తెలివి వచ్చింది. చూస్తే, పక్కలో శ్రీరామకృష్ణులు లేరు. 'మా అందరికి బ్రహ్మచర్యం గురించి చెబుతూ, ఈయన అర్థరాత్రి పెళ్ళాం గదిలోకి పోయాడా?' అని జోగీంద్రునికి సంశయం కలిగింది. ఇంతలో శారదామాయి గది వైపు నుండి కాక, బయటి ద్వారం నుండి శ్రీరామకృష్ణులు లోనికి రావడం జరిగింది. ఆయన పంచవటికిపోయి, ధ్యానం చేసుకొని వస్తున్నారు. అది చూసి జోగీంద్రుడు గురువు ననుమానించినందుకు సిగ్గుపడ్డాడు. జోగీంద్రుని చూస్తూనే గురువు పరిస్థితిని అర్థం చేసుకొన్నారు. 'నాయనా! నీవు చేసింది మంచిపనే. గురువునైనా పరీక్ష చేసిగాని నమ్మకూడదు,' అని జోగీంద్రుని వెన్నుతట్టి చెప్పారు. వారి త్రికరణ శుద్ధిని తెలిపే ఇలాంటి ఉదంతాలు కోకొల్లలు.

తన ఆలోచనలను, వాక్కులను, క్రియలను భగవత్పరం చేయడం కూడా 'త్రికరణ శుద్ధి'. దీనినే భగవాన్ శ్రీ సత్యసాయిబాబా మరొక రకంగా చెప్పారు. 'నీవు వచ్చింది దేనికి?' - ఆలోచించు. వచ్చిన పనిని గురించే మాట్లాడు. వేరే మాటలు వ్యర్థం. వచ్చిన పని (తానెవరో తెలిసికొనే ప్రయత్నం, ఆత్మజ్ఞానం పొంది, ఆత్మదర్శనం పొందే ప్రయత్నం) లోనే వుండు. ఇతర విషయాలలో తలదూర్చకు' అంటారు స్వామి. ఇదే త్రికరణ శుద్ధి.

శ్రవణం

'శ్రవణం' అంటే వినడం. ఏమి వినాలి? పోచికోలు కబుర్లా? సినిమా కథలా? శృంగార లీలలా? ఇవేవి మనం 'వచ్చిన పనికి' సంబంధించినవి కావు. మనం వినాల్సింది 'మనం వచ్చిన పనిని' నెరవేర్చేందుకు దోహదం చేసే మాటలు. భగవత్సంబంధమైన కథలు. పెద్దలు బోధించే నీతి వాక్యాలు. ముక్తిమార్గం తెలిపే సద్గురువుల బోధలు. భగవద్విషయకమైన భాగవత పురాణాన్ని విని పరీక్షిన్మహారాజు తరించాడు. ఆ మిషతో మనకు వ్యాస భాగవతాన్ని శుకమహర్షి అనుగ్రహించాడు. ఏది మనం 'వచ్చిన పని'కి సంబంధించదో, దానిని గురించి మనం వినేవన్నీ మనకు-భగవాన్ శ్రీ రమణ మహర్షి మాటల్లో చెప్పాలంటే, 'సమాచారభారం' మాత్రమే అవుతాయి. మనం అలాంటి విషయాలను గురించి మాట్లాడకుండా మౌనం వహిస్తే, ఆ మేరకు మన శ్రోతల్లో 'సమాచార భారాన్ని పెంచని మంచి పని' చేసిన వాళ్ళమౌతాము. మౌనం ఆ విధంగా చూస్తే ఒక తపస్సే.

'శ్రోతవ్యో మంతవ్య నిధిధ్యాసితవ్య' అంటే, వినదగింది వేదమే. విని, మననం చేయతగిందీ వేదమే. నిధిధ్యాసనం చేయతగిందీ వేదమే.

బ్రహ్మ నోటి నుండి వెలువడిన ఓం, అథ అనే రెండూ శ్రవణమాత్రం చేతనే శ్రేయస్సు ననుగ్రహిస్తాయి. 'ఏతచ్ఛృత్వా ప్రవర్తతే ఏతావచ్ఛ్రేయః' - దీనిని (వేదాన్ని) విని, ఆ ప్రకారం నడుచుకొనుటే శ్రేయస్సు. ఇక్కడ శ్రేయస్సుకు ఆధ్యాత్మికంగానూ, లౌకికంగా కూడానూ శుభాన్ని చేకూర్చేది అని అర్థం. వేదం చూపే త్రోవ నివృత్తి మార్గం. నివృత్తి ఇచ్చేదే కాని తీసి కొనేది కాదు. త్యాగమార్గం. అపరిగ్రహవృత్తి. ముక్తిదాయకం. ప్రవృత్తి తీసికొనేదే కాని ఇచ్చేదికాదు. లంపటం. నివృత్తి మార్గాన్ని శ్రేయః పథం అనీ, ప్రవృత్తి మార్గాన్ని ప్రేయః పథం అనీ అంటారు. నివృత్తి శ్రేయస్సు (ముక్తిని)ను అనుగ్రహిస్తుంది. అందుకే నవవిధ భక్తులలో ఆచరణ సులభమైన శ్రవణాన్ని ముందు పేర్కొన్నారు వ్యాసులవారు.

'వేద మంత్రాలనూ, విష్ణు సహస్ర నామాలనూ పారాయణ చేసినప్పుడు వాతావరణంలో గల దుష్టశక్తులనూ, దుష్టాక్షరలనూ అవి పారద్రోలగలవు, నిర్మూలించగలవు,' అంటారు శ్రీ మహాసుదర్శన జ్వాలా నృసింహ పీఠాధిపతులు, శ్రీ వి.వి. శ్రీధర్ గురూజీ.

పూర్వం మన గ్రామాలలో కొందరు వేద పండితులు గుళ్లల్లో కూర్చొని వేద పారాయణ చేస్తుండేవారు. ఆ సంప్రదాయాన్ని కొన్ని ఆలయాల వాళ్ళు నేటికీ పాటిస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం వేదపండితులకు కొంత భృతి ఏర్పాటు చేసి, వాళ్లు నిత్యం తమ వూళ్ళలో వుండే గుళ్ళలో నియతిగా వేద పారాయణ చేసే పథకాన్ని అమలు చేస్తోంది. ఇలాటి పారాయణ వల్ల దుష్టాక్షరల (దుష్ట శక్తుల) పీడ తొలగిపోతుంది.

దేవాలయాల్లోనూ, గ్రామాలలోనూ పురాణ కాలక్షేపాలు, హరికథలు ఏర్పాటు చేయడం జనానికి తగిన సత్సంగం లభించేందుకే.

ఆధ్యాత్మిక ప్రవచనాలు నేడు టి.వి., రేడియో ద్వారా కూడా లభిస్తుండడం ముదావహం. శ్రీ సత్యసాయి వేద ప్రతిష్ఠాన్ వారి వెబ్‌సైట్ www.vedamu.org లో వేదమంత్రాలను సుస్వరంతో వినవచ్చు. వేదసూక్తాల అర్థాలను ఆంగ్లంలో తెలుసుకోవచ్చు. వివిధ గీతలు, సనాతన ధర్మానికి సంబంధించిన అనేక విషయాలందులో ఆంధ్ర, ఆంగ్లభాషల్లో లభిస్తాయి.

గీతాప్రవచనం చేసేవారు తాము కృష్ణునిగా భావించుకొని (నిస్వార్థంగా, వినువాని శ్రేయస్సును, లోక కళ్యాణాన్ని కోరి) చెప్పాలి. వినువారు తమను అర్జునునిగా భావించుకొని (సర్వస్య శరణాగత బుద్ధితో పరిపూర్ణ విశ్వాసంతో) వినాలి. అప్పుడే ఆశించిన ప్రయోజనం కల్గుతుంది, అని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అంటారు. ఇలాగే - 'భాగవత ప్రవచనం చేసేవారు శుకులవలె, వినేవారు పరీక్షిత్తువలె (కనీసం ఆకాసేపైనా) వర్తించాలి' అని శ్రీ సత్యసాయి భక్తులు శ్రీ గొల్లపూడి రామదాసు అంటుంటారు.

'అంతేగాక చెప్పేవారు స్వయంగా ఆత్మదర్శనం చేసిన బోధ గురువైతే, వినేవానికి సరైన దారి చూపగల్గుతాడు. లేకపోతే 'కానని వాని నూతగొని కాననివాడు సమస్త వస్తువుల్ కానని భంగి' అవుతుంది. అయితే అలాటివారు అరుదుగా తప్ప లభ్యంకారు. అయినా చెప్పేవి మంచి మాటలు కనుక వాటిని భగవద్వాణిగానో, గురు సందేశంగానో భావించుకొని వినవచ్చు. అద్దం తనను తాను చూచుకొనలేదు. అయినా మన ముఖం మనకు చూపించగలదు కదా! చెప్పేవారు బాధగురువైనా విన్న దానిలోని మంచినే మనం గ్రహించి లాభపడవచ్చు. గదినంతటినీ శుభ్రం చేసే చీపురు శుభ్రంగా లేదని దానినుపయోగించడం మానేయం కదా! కనుక మంచి మాటను ఎవరినుండైనా విని, విన్నంతనే వేగిరపడక మననం చేసి ప్రయోజనం పొందాలి.

మంచి మాటలు వినడం వల్ల వచ్చే పరివర్తనంతో దుష్టులు కూడా శిష్టులు కాగల్గుతారు. రత్నాకరుని (వాల్మీకి) ఉదంతం ఇందుకు చక్కని ఉదాహరణ. రత్నాకరుడు ఒక గజదొంగ. ఒక రోజు అతడు కొందరు మునులను అటకాయించి, దోచుకోబోయాడు. వాళ్లు 'నీక్కావలసింది తీసుకో, కాని నీవు చేస్తున్నది పాపం. ఈ పాపంలో నీ భార్యా పిల్లలు కూడా వాటా పుచ్చుకుంటారో లేదో అడిగిరా' అన్నారు. వాడింటికిపోయి అడగ్గా "నీవు మమ్మల్ని పోషించాలి. అది నీ బాధ్యత. పాపమే చేస్తావో, పుణ్యమే చేస్తావో మా కనవసరం. మేం అందులో పాలు పంచుకోం" అన్నారు వాళ్ళు. దాంతో అతనికి జ్ఞానోదయమయింది. మునులు చెప్పిన 'మరా' అన్న మంత్రాన్ని దీక్షగా జపించాడు. అదే 'రామ' గా మారి, తారకమంత్రమై అతడిని 'వాల్మీకి' గా సుప్రసిద్ధం చేసింది; శ్రీమద్రామాయణ రచయితను చేసింది; ఆది కవిగా అందరి నుతులు అందుకొనేలా చేసింది.

దాసత్వం

దాసుడు అంటే సేవకుడు. దాసునికి అహంకారం నప్పదు. అహంకారాన్ని జయించాలంటే ఉత్తమ మార్గం సేవా మార్గమే. క్రీస్తు ప్రభువు తన శిష్యుల కాళ్ళు స్వయంగా కడిగి, తన శిరోజాలతో తుడిచాడు. ఎందుకు? అలాటి నిరహంకారాన్ని, నమ్రతనూ జనులకు బోధించడానికే. మహాత్మాగాంధీ కుష్ఠురోగుల పుండ్లను కడిగి, మందురాసి కట్టుకడుతుండేవారు. పాకీ దొడ్లను శుభ్రం చేసేవారు. మనకు గల సాధనా మార్గాలలో 'దాసోహం' ఒకటి. రెండవది 'శివోహం' 'అహం బ్రహ్మాస్మి' అనేది శివోహం మార్గమే. వేనరాజు, హిరణ్యకశిపుడు లాటి వాళ్ళు 'మేమే దైవం' అన్నారు. కాని అది 'అహం బ్రహ్మాస్మి' అన్న ఎరుక వల్ల కలిగింది కాదు. కనుకనే అది పతనహేతువైంది. 'అంతటా

వుంది పరబ్రహ్మమే' నని తలంచేవాడు అందరి పట్లా, అన్ని ప్రాణుల పట్లా దైవం పట్ల చూపే దాసత్వ భావనను సహజంగానే చూపగల్గుతాడు. ప్రహ్లాదుడు 'అహం బ్రహ్మాస్మి' అనుకోగల స్థాయికి చెందిన సాధకుడు. ఆదర్శ భక్తుడని స్వామిచే కితాబు కొన్న భక్తి శేఖరుడు. అయినా మనకందరకూ ఆదర్శంగా వుండాలని, దాస భక్తి మార్గంలోనే ఉండిపోయాడు. కారణం దాస భక్తిలో అహంకారం ప్రబలే అవకాశాలు తక్కువ. 'శివోహం' మార్గంలో - ఆ జ్ఞానం అనుభవనిష్ఠం కాకపోతే, జారుడు బండలా కిందికి దిగజార్చగలదు. దాస భక్తిలో ఆ ప్రమాదం తక్కువ. శంకరుల అద్వైతం ఉన్నతాదర్శం. రామానుజుల విశిష్టాద్వైతం దానిని సామాన్యుల స్థాయికి అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం. మధ్వాచార్యుల ద్వైతం సాధక సామాన్యానికి సానుకూలం. బాధ్యత దైవం పై వేసి నిశ్చింతగా వుండే విధానం. అద్వైతంలో డ్రైవింగ్ నీదే. విశిష్టా ద్వైతంలో డ్రైవర్ ఉన్నా, దారి చెప్పేది నీవు. ద్వైతం రైలు ప్రయాణం. నీవు చేయాల్సిందల్లా ఎక్కికూచోడం. అంతే!

దాసత్వంలో నీ కర్తవ్యాన్ని నీవు అలక్ష్యం చేసే వీలుండదు. యజమాని వూరుకోడు గదా! కనుక దాసత్వ భావనలో స్వధర్మాచరణ నిష్ఠ ఇమిడి వుంది. సంశయరహిత విశ్వాసమూ ఉంది. ఉదా : లక్ష్మణుడు.

ఆంజనేయస్వామి దాస భక్తికి పరాకాష్ఠ. ఆయనకు రామనామ జపంలో కలిగే ఆనందం ఎందులోనూ లేదు. మనలో చాలా మందిమి 'చిరాయురస్తు' అని, 'దీర్ఘాయురస్తు' అని మన పిల్లలను దీవిస్తుంటాం. వాళ్లకు 'చిరాయువు' ఎందుకూ? పాపీ చిరాయువు అంటూ పాపాలు చేస్తూపోవడానికా? లేక, సంసారంలోని ఆధివ్యాధులను అలా దీర్ఘకాలం అనుభవిస్తూ, ఏడుస్తూ పడి వుండటానికా? వేదంలోని

ఆశీర్వచనంలోనూ, సంధ్యావందనంలో మనం చేసే ప్రార్థనలోనూ కేవలం దీర్ఘాయువే కాదు, ఇంకా చాలా వున్నాయి. కళ్లు కనపడక, చెవులు వినపడక, మంచాన పడి జీవించే చిరాయువు నెవరూ కోరరు. కోరేదేమిటి? 'జీవేమ శరదశ్శతం' (నూరేళ్ళు జీవించెదము గాక), ఎలా? నందామ శరదశ్శతం (ఆనందంతో నూరేళ్ళు జీవించెదము గాక). మరి, కళ్ళు, చెవులు లేకుండా ఆనందమెలా? అందుకే 'పశ్యేమ శరదశ్శతం' (నూరేళ్లు కళ్లు బాగా కనపడుతూ ఉండాలి.) 'శృణువామ శరదశ్శతం' (నూరేళ్లు నాకు చెవులు బాగా వినబడుతూ వుండాలి) ఎందుకుటా? భగవత్సంబంధమైన విషయాలను వినడానికి, అదీ ఆనందం. 'అజీతా స్యామ శరదశ్శతం'. (దుర్గుణాలు లేకుండా, అపజయం లేకుండా నూరేళ్లు జీవించెదముగాక). నూరేళ్లు ఏం చేస్తాడు? 'చక్షుః దేవహితం పురస్తాత్' (జ్ఞానాన్నిచ్చే, జ్ఞాననేత్రం ఇచ్చే అనాదియైన పరబ్రహ్మాన్ని) 'సూర్యం' - (ఆ శ్రీమన్నారాయణ స్వరూపమైన సూర్యనారాయణుని) 'జ్యోక్' (ఎల్లప్పుడు) 'దృశే' (చూచెదం గాక). కనుక దీర్ఘాయువు ఎందుకంటే, అన్ని ఇంద్రియాలు సక్రమంగా పనిచేస్తూ, ఆ ఇంద్రియాలను దైవానికి అంకితం చేస్తూ, ముక్తి మార్గంలో పయనించడానికి; సాధన ఫలించితే, ఆ సాధనా ఫలమైన ఆనందామృతాన్ని ఆస్వాదిస్తూ తరించడానికి. అట్టి అంకిత భావం కలిగినవాడు కనుకనే ఆంజనేయునికి చిరాయువు, చిరంజీవిత్వం అనుగ్రహించబడినాయి. ఆయన తన కిచ్చిన వరాన్ని సార్థకం చేసికొంటూ నిరంతర రామనామ స్మరణామృతాన్ని పానం చేస్తూ చరితార్థుడై నిలిచాడు. కనుక మనం 'దీర్ఘాయురస్తు' అని దీవించడంలో వున్న అసలు అర్థం ఇది. దాసభక్తి వలననే ఆంజనేయునికి అలా చిరకాలం నామామృత ఆస్వాదన చేసే అవకాశం చిక్కింది. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా ఈ సంగతిని వివరిస్తూ

శ్రీ రామకృష్ణ పరమహంస వంటి భక్తులు భగవన్నామామృతం అనే పంచదారను తినే చీమలు గానే ఉండి పోవాలని (దాసోహం మార్గంలోనే పయనించాలని) అనుకున్నారు గానీ, తాము 'పంచదార' కావాలనుకోలేదు. (తామే బ్రహ్మం అన్న ఎరుకను సాధించినా, 'అహం బ్రహ్మాస్మి' అన్న భావనలో, 'శివోహం' అన్న సాధనా మార్గంలో పయనించడానికి-తమకందుకు సమర్థత వున్నా - ఇష్టపడలేదు) అని చెప్పారు. అద్వైత మతస్థాపన చేసిన ఆది శంకరులు కూడా వివిధాలయాలను దర్శించి, అక్కడి అర్చామూర్తులకు తన ఆశు కవిత్వధారతో స్తోత్ర పుష్పాలనర్పిస్తూ అక్షరార్చన చేసే సమయంలో దాసభక్తినే ప్రదర్శించారు. దాసత్వభావన నధిగమించగల అద్వైత అపరోక్షానుభూతి నందుకొన్న ఆ అపరశంకరులు అలా చేయడం అంతటి స్థాయికి చేరలేని అనధికారులకు సాధన మొదటి మెట్టు (దాసోహం) నుండే మొదలు పెట్టాలన్న పాఠం నేర్పడానికే ననుకోవాలి. దాసత్వ భావన సాధకుని క్రమంగా ఒక్కొక్క మెట్టే ఎక్కిస్తూ 'శివోహం' స్థాయికి చేరుస్తుంది. ప్రహ్లాదుడు, ఆది శంకరుల వంటి వారే కాక శ్రీరామకృష్ణ పరమహంస, నాగ మహాశయుల వంటి వారెందరో అనుసరించిన ఆదర్శ మార్గం దాస భక్తి మార్గం. దాసభక్తి మార్గానికి కరదీపిక అనతగింది కృపాచార్యులు పాండవ గీతలలో కృష్ణునితో చెప్పిన ఈ క్రింది శ్లోకం :

మజ్జన్మనః ఫల మిదం మధుకైటభారే

మత్ప్రార్థనీయ మదనుగ్రహ ఏష ఏవ

తద్భృత్యభృత్య పరిచారక భృత్య భృత్య

భృత్యస్య భృత్య ఇతి మాం స్మర లోక నాథ!

స్వామీ! నేనెన్ని జన్మలెత్తినా నీవే అనుగ్రహించాలి. నా కోరికను విను. నీ బంటు బంటుకు కడపటి బంటుగా నన్ను తలంచు చాలు. ఇంకేమీ కోరను.

వందనం

వందనం అంటే తలవంచి నమస్కరించడం. దీనిని నమస్కారం అనీ, 'నమస్తే' (తే - నీకు, నమః - వందనం) అని కూడా అంటారు. నమః అంటే వంగడం, లోబడడం. ఇది శరణాగతి తత్వం. న-మః అంటే (మః నేను, న-లేను) తన (అహం) వునికిని నిరాకరించి, దైవతాదాత్మ్యాన్ని భావించడం. 'నమః' - ఇది అఖండం, (న, మః రెండూ కలసి వున్నది.) 'న, మః' - ఇది సఖండం (న, మఃలను విడిగా చెప్పేది.) 'నమః న, మః' అంటే భగవంతునికి చేసే వందనం 'నమః = వందన కైంకర్యం మాత్రమే' కాని 'న, మః = నా కొరకు కాదు; అంటే జీవుడు ఏదో ప్రయోజనం ఆశించి చేసేది కాదు' అని కూడా ప్రపత్తి మార్గంలో అర్థం చెబుతారు.

నమస్కారం చేసేటప్పుడు మనం రెండు చేతులనూ దగ్గరకు చేరుస్తాం. ఒక్కొక్క చేతికి అయిదు వ్రేళ్ళుంటాయి. వాటిని జోడించడం అంటే అయిదు కర్మేంద్రియాలు, అయిదు జ్ఞానేంద్రియాలు చేసే పనులనన్నిటినీ కలపడం. చేతులను జోడించి హృదయానికి ఆనించడం అంటే, అలా తాను దశేంద్రియాలతో చేసే పనులన్నిటినీ హృదయాధివాసుడైన ఆ పరబ్రహ్మానికి అంకితం చేయడం, అర్పించడం అని అర్థం. పది వ్రేళ్లకు నాలుగు దిక్కులు, నాలుగు మూలలు, భూమి, ఆకాశం-దశ దిశలు, ఇంతటినీ ఆవరించివున్న దైవానికి వందనం అని మరో అన్వయం. దీనికే 'సంపుటీకరణం' అని పేరు.

రెండు చేతులు జోడిస్తే నమస్కారం. కాని ఒక చేతితో చేసేది నమస్కారం కాదు. తనకన్న తక్కువ వాళ్లు, చిన్నవాళ్లు తనకు నమస్కారం చేస్తే కుడిచేయి పైకెత్తి, ప్రస్తుతం సలాం, గుడ్ మార్నింగు వంటివి చెబుతూ చేసినట్లు, ఆ నమస్కారాన్ని స్వీకరిస్తూ, ఆశీర్వదిస్తూ ప్రత్యభివాదం చేయవచ్చు. కాని, దేవునికీ, గురువుకూ, పెద్దలకూ, తన సమానులకూ ఒంటి చేతి వందనం శాస్త్ర నిషిద్ధం. ప్రస్తుతం నిషేధించబడిందే అనేక మందికి అనుసరించదగినదిగా తోస్తుండడం పాశ్చాత్య సంస్కృతీ ప్రభావమే.

దేవునికి నమస్కరించేటప్పుడు చేతులు జోడించి, హృదయానికి గానీ, భ్రూమధ్యానికి, (కనుబొమల మధ్య భాగంలో) గానీ సహస్రారం వద్దగానీ (తల పైభాగాన మాడు దగ్గరగానీ) ఆనించి నమస్కరించాలి. హృదయం, భ్రూమధ్యం, సహస్రారం పరమాత్మ స్థానాలు. నమస్తే సంఘజీవనంలో సౌభాతృత్వానికీ, సుహృద్భావానికీ ప్రతీక. నమస్తే చెప్పడంలో భౌతిక, ఆధ్యాత్మిక శక్తుల సమ్మేళనం కనిపిస్తుంది.

ఆరోగ్యం కోసం, సూర్య భగవానుని అనుగ్రహం కోసం చేసే 'సూర్య నమస్కారాలు' నమస్కారం తోనే మొదలవుతాయి. నమస్కారం అనేది పంచ ప్రణవాలలో వొకటి. ఓం కారం, స్వాహాకారం, స్వధాకారం, వషట్కారం, నమస్కారం - ఇవీ పంచ ప్రణవాలు. వీటన్నిటికీ వేదంలో ప్రత్యేక స్థానం వుంది. అన్ని బీజాక్షరాలు ప్రణవం (ఓం కారం) నుండే జనించాయి. సృష్టి అంతటికీ కారణం ఓం కారమే. మానవులు ఇచ్చే హవిర్ద్రవ్యాలను దేవతలకు అగ్ని అందించడానికి కారకం 'స్వాహా'. స్వాహా అనకుండా హోమం చేస్తే నిష్ప్రయోజనం. మానవులు తమ పితృ, పితామహ, ప్రపితామహాదులకు అర్పించే ఆహారాన్ని

వారికందించేది 'స్వధా'కారం. యాగ శరీరాన్ని నిష్పన్నం చేయు మంత్రాలు అయిదు. అందులో ఆఖరుది వషట్కారం, ఆ మంత్రాలు 1. ఆశ్రవయ 2. ఆస్తుశ్రౌషట్ 3. యజ 4. యే యజామహే 5. వషట్ ఈ పదాలతో మొదలయే మంత్రాలు చాలా ముఖ్యమైనవి. ఆశ్రావయ ఆరంభ రూపం, మధ్య మూడు ప్రతిష్ఠారూపాలు. అఖరుది 'వషట్' ఉదయన (సమాప్తి) రూపం. నమస్కారం రుద్రాధ్యాయంలోని 'నమకం'లో ప్రముఖంగా వస్తుంది. పదాల చివర నమో నమః అని వస్తుంది. కనుక దీనిని 'నమకం' అన్నారు.

ప్రణామం అంటే సాష్టాంగ నమస్కారం. ప్రణతి ప్రపత్తికి ప్రతీక. సాష్టాంగ నమస్కారాన్ని ఎలా చేయాలో క్రింది శ్లోకం చెబుతోంది :

ఉరసా శిరసా దృష్ట్యా
మనసా వచసా తథా
పదాభ్యాం కరాభ్యాం కర్ణాభ్యాం
ప్రణామోష్టాంగముచ్యతే

వక్షస్థలం (రొమ్ము), శిరసు (తల), నేత్రములు (కళ్ళు), మనస్సు, నోరు, పాదాలు, చేతులు, చెవులు - ఈ ఎనిమిదింటినీ ఏకం చేసి చేసేది సాష్టాంగం (అనగా ఎనిమిది అంగాలతో కూడినది). ఇందులో 'మనసు' చేరి వుంది. మిగిలిన ఏడు అవయవాలను భూమికి తాకించే సమయంలో దైవానికి / గురువుకు మనసా వందనం చేసికోవాలి. మనసెక్కడో ఉండి శరీరాన్ని నేలకు తాకించి చేసేది ప్రణామం కాదు. నేత్రాలతో స్వామిని చూడాలి. మనసుతో ధ్యానించాలి. నోటితో నమః అని పలకాలి. అప్పుడే అంగాలను భూమికి తాకించి, చేసేది 'సాష్టాంగ' ప్రణామం' అవుతుంది. సాష్టాంగ నమస్కార

విధానంలో మనసును చేర్చడం వల్ల ప్రపత్తి భావనను సూచించారు. మనల్ని మనం స్వామి పాదాలపై సంపూర్ణంగా అర్పణ చేసికొని, సర్వస్య శరణాగతిని పొందడమే సాష్టాంగ నమస్కార లక్ష్యం. అలాగే గురువుకు సాష్టాంగ నమస్కారం చేయడం అంటే తన బాధ్యతను గురువు కర్పించి, తను శరణాగత తత్వంలో వుండడం. పాద నమస్కారాలు పెట్టించుకోవడం వల్ల తమ గొప్పదనం పెరుగుతోందని ఏ గురువైనా భావిస్తే అది పెద్ద పొరపాటు. దాని వల్ల పెరిగేది గొప్పదనం కాదు. నిజానికి పాద నమస్కారాన్ని ఇవ్వడమంటే శిష్యుని బాధ్యతను తాను స్వీకరించడం. బాధ్యత అంటే సాధకుడు ఆధివ్యాధుల బాధల్లో మునిగి తన సాధనను విడువకుండా, అతనికి వాటి నుండి ఉపశమనం కలిగిస్తూ, అతడిని సాధనా మార్గంలో ముందుకు తీసికొని పోయే భారం తాను స్వీకరించడం అన్నమాట. అట్టి సామర్థ్యం స్వయంగా ఆత్మదర్శనం చేసిన వానికే ఉంటుంది. ఆ సామర్థ్యం ఉండడం అరుదు కనుక ఎవరైనా నమస్కరిస్తే 'కృష్ణార్పణం' అని ఆ నమస్కారాన్ని భగవదర్పితం చేస్తారు చాలామంది. ఆత్మదర్శనం చేయక, తగిన సమర్ధత, ఉపాసనాబలం లేకుండా, శిష్యులను పోగుచేసి, పాదనమస్కారాలిస్తూ వుండే గురువులు తమ శిష్యులకే కాక తమకు తాము ద్రోహం చేసి కొన్న వారవుతారని శ్రీ మహా సుదర్శన జ్వాలా నృసింహ పీఠాధిపతులు శ్రీ వి.వి. శ్రీధర్ గురూజీ హెచ్చరించారు.

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా లోగడ భక్తులకు పాద నమస్కారాన్ని అనుగ్రహించేవారు. అప్పుడు భక్తులు వారిని సర్వస్య శరణాగత తత్వంతో ప్రత్యక్షంగా సేవించుకొని సందర్శన, సంస్పర్శన భాగ్యాలనందుకో గల్గేవారు.

బాహ్యపూజలో సాధకుడు తన ఆరాధనాదైవం అర్చామూర్తికి నమస్కారం చేస్తాడు. 'తాను అంతరంగములలో తురీయావస్థను చేరడమే అంతర ఆరాధనలో సాధకులు సమర్పించే నమస్కారం' అంటారు డాక్టర్ టి.వి.ఏ. సుబ్రహ్మణ్యశర్మ.

'శ్రీ విద్యా పరంగా చూస్తే, శ్రీ లలితాదేవి హస్తాలలో అభయ ముద్ర, వరదముద్ర లేవు. అంటే, అమ్మ అభయదాయిని, వర దాయిని కాదా? అలా అనుకోరాదు. అభయ ముద్ర, వరద ముద్ర అమ్మవారి పాదాలలోనే ఉన్నాయి. అమ్మవారి పాదాలకు నమస్కరిస్తే, అభయం, వరదానం లభిస్తాయి. కనుక, ఏ దేవీ విగ్రహానికి నమస్కరించినా, ముందుగా దేవి పాదాలను మనసులో స్మరించి, నమస్కరించాలి. తర్వాతే దేవి అర్చామూర్తికి వందనం చేయాలి' అంటారు డాక్టర్ శర్మ. కాశీలోని 'వారాహి' ఆలయంలో పాదనమస్కారమే ఉంటుంది. అమ్మవారి విగ్రహ దర్శనం లేదు. ఆంజనేయస్వామి తన పాదాలతో శని ప్రభావాన్ని తొక్కి పెట్టాడనీ, అందుకే, ఆంజనేయునికి పాదాలుతాకి, నమస్కరించరాదని కొందరు చెబుతారు. కాని, దీనికి శాస్త్రాధారం లభించలేదు. నరసింహావతార ఘట్టంలో స్వామి పాదాలే ముందుగా క్రిందికి దిగుతూ దర్శనమిచ్చినట్లు పోతనగారు వర్ణించారు. పోతనగారి నృసింహావతార ఆవిర్భావ వర్ణన పాదాలతో మొదలై పైకి వెళుతుంది. వ్యాస భాగవతంలో వర్ణన పైనుండి క్రిందికి వస్తుంది. శ్రీ నృసింహుడు కూడా నారసింహి రూపంలో శక్త్యంశ కలవాడే. (మాయా యేషాహి నారసింహి). పోతన శ్రీ విద్యోపాసకులు కనుక నారసింహి తో నారసింహానికి అభేదం పాటిస్తూ, దేవి పాదాలలో వలెనే, స్వామి పాదాలలోను అభయ, వరదముద్రలున్న భావన చేసి, స్వామి పాద దర్శనంతో వర్ణన నారంభించారు. అందుచేత ముందుగా పాదాలను

స్మరించి, ఆ తరువాతే స్వామి అర్చామూర్తిని దర్శించి (అమ్మవారి గుళ్ళలో వలె) నమస్కరించడం అభయ, వరదాయకం కాగలదు. సింహాచలంలో వరాహ లక్ష్మీ నరసింహుని పాదాలు భూమిలో కూరుకొని ఉంటాయి. కనుక అక్కడ పాదదర్శనం లేదు. అయినా, మనసులో స్వామి పాదాలను స్మరించడానికి ఆటంకం లేదు.

స్త్రీల విషయంలో సాష్టాంగ నమస్కారం ఆచారం కాదు. వారు మోకాళ్ళపై ముందుకు వంగి నమస్కరించడం సంప్రదాయం.

ఈ విషయాన్ని వివరిస్తూ డాక్టర్ పాటిల్ నారాయణ రెడ్డి గారు 'సాష్టాంగ నమస్కారం' లో శవాసనం, భుజంగాసనం, అధోముఖ శ్వాసాసనం అనే మూడు యోగాసనాలున్నాయి. స్త్రీలకు మాత్రం మార్జాలాసనంలోనే నమస్కారాన్ని విధించారు' అంటారు.

ఉపనయన సమయంలో అభివాదం (నమస్కారం) ఎలా చేయాలో చెబుతారు. కుడి చేతితో ఎడమ చెవిని, ఎడమ చేతితో కుడి చెవినీ పట్టుకొని తన గోత్రనామాలు చెప్పి నమస్కరించాలి. అప్పుడు చెప్పవలసిన ప్రవర: "చతుస్సాగర పర్యంతం గోబ్రాహ్మణేభ్యః శుభం భవతు. వశిష్ఠ, శక్తి, పరాశర త్రయాఋషేయ ప్రవరాన్విత, పరాశర గోత్ర, ఆపస్తంబసూత్ర, యజుశ్శాఖాధ్యాయీ పర్వతాలరావు శర్మనే అహం భో అభివాదయే" - అలా సాగుతుంది. వేదరూపమైంది కృష్ణాజినం (నల్ల జింక చర్మం). దానిని ధరించి అనుష్ఠానం చేసేవాడు శర్మ. 'భో' అన్నది ప్రపత్తికి ప్రతీక.

కృష్ణ యజుర్వేద సంహిత నాల్గవ కాండంలోని 5వ ప్రపాఠకాన్ని రుద్రాధ్యాయం అంటారు. దీనికి శతరుద్రీయమనే పేరు కూడా వుంది.

దీనిలో మహాన్యాసంలో అష్టాంగ ప్రణామాన్ని చేయడానికి అంగశ్లోకాల నిచ్చారు. ఒక్కొక్క శ్లోకం చెప్పి దానికి సంబంధించిన అవయవాన్ని నేలకు తాకించాలి. 'ఉరసా' అన్న దానికి

1. హిరణ్య గర్భ స్సమవర్త తాగ్రే
భూతస్య జాతః పతిరేక ఆసీత్
సదాధార పృథివీం ద్యాముతే మాం
కస్మైదేవాయ హవిషా విధేమ
ఉరసే నమః (వక్షాన్ని నేల కానించాలి)

2. యః ప్రాణతో నిమిషతో మహిత్వై
క ఇద్రాజా జగతో బభూవ
యఈశే అస్యద్విపదశ్చతుష్పదః
కస్మై దేవాయ హవిషా విధేమ
శిరసే నమః (శిరస్సును నేలకానించాలి)

3. బ్రహ్మజజ్ఞానం ప్రథమం పురస్తా
ద్విసీమ తస్సురుచోవేన ఆవః
సబుధ్నియా ఉపమా అస్యవిష్ఠా
స్సతశ్చయోని మసతశ్చవివః
దృష్టై నమః (కన్నులను నేలకానించాలి)

4. మహిద్యౌః పృథివీచన ఇమం యజ్ఞం
మిమిక్షితాం పిప్పతానోభరీమభిః
-మనసే నమః (దైవాన్ని మనసా స్మరించాలి)

5. ఉపశ్వాసయ పృథివీ ముతద్యాం
పురుత్రాతే మనుతాం విష్ఠితం జగత్
సదుందుభే సజూరింద్రేణ దేవై
ర్దూరాద్ధ వీయో అపసేథ శత్రూన్
-వచసే నమః (నోటిని నేలకు తాకించాలి)

6. అగ్నేనయ సుపధారాయే ఆస్మాన్
విశ్వాని దేవవయునాని విద్వాన్
యుయోధ్యస్మజ్జు హురాణ మేనో
భూయిష్ఠాంతే నమః ఉక్తిం విధేమ
పద్భ్యాం నమః (పాదాలను నేలకానించాలి)

7. యాతే అగ్నే రుద్రియా తనూస్తయానః
పాహితస్యాస్తే స్వాహా యాతే అగ్నేయాశయా:
రజాశయా హరాశయా తనూర్వ షిర్ష్ఠా
గహ్వేరే ష్ఠో గ్రం వచో అపాన ధీం త్వేషం వచో అపావధీగ్ స్వాహా
-కరాభ్యాం నమః (చేతులను నేలకానించాలి)

8. ఇమం యమ ప్రస్తర మాహిసీదాం
గిరోభిః పితృ భిస్సం విదానః
ఆత్వా మంత్రాః కావిశస్త్వా వహం
త్వేనా రాజన్ హవిషా మాదయస్వ

-కర్ణాభ్యాం నమః (చెవులను ఒకటి తరువాత ఇంకొకటి నేలకు తాకించాలి) - ఇతి సాష్టాంగం ప్రణమ్య (ఇది ఎనిమిది అంగములతో చేసే ప్రణామం)

దేవిని ఉద్దేశించి ప్రార్థిస్తూ, ఆది శంకరులవారు 'అమ్మా! వందనం నా ఆస్తి!' అన్నారు; ఎంత చక్కని భావన.

అర్చన

కాయికంగా పత్రం, పుష్పం, ఫలం, తోయం సమర్పిస్తూ పూజను చేయవచ్చు. అర్ఘ్యం, పాద్యం మొదలైన షోడశోపచారాలతోనూ పూజ చేయవచ్చు. వాచికంగా నామ స్మరణ, భజన, స్తోత్ర, మంత్ర పారాయణలతోనూ పూజ సాగించవచ్చు. మానసికంగా జప, ధ్యానాదులతోనూ చేయవచ్చు. ఇవన్నీ అర్చన క్రిందికే వస్తాయి. శ్రీ విష్ణు చిత్తుడు అర్చనతో తరించాడు. గోదాదేవిని పెంచిన తండ్రి ఆయనే.

దేవాలయాలకూ, పుణ్య తీర్థ క్షేత్ర ప్రదేశాలకూ వెళ్ళి అక్కడ అర్చన చేయవచ్చు, చేయించవచ్చు, స్థల విశిష్టతను బట్టి ఆయా క్షేత్రాలలోనూ, తీర్థ ప్రాంతాలలోనూ చేసే అర్చన ఇంకా ఎక్కువ ఫలప్రదం. అవిగాక, ఎవరి ఇంట్లో వారు జరుపుకునే పూజలూ ఉన్నాయి. ఇందులో రోజూ చేసే సంధ్యావందనం, అభిషేకం, దేవతార్చన వగయిరాలు నిత్యపూజలు. ఏకాదశి, పూర్ణిమ, అమావాస్య ఇతర పర్వదినాలను పురస్కరించుకొని గానీ, ఆయా శుభ సందర్భాలను పురస్కరించుకొని గానీ చేసేవి నైమిత్తికాలు. దసరాలో ఆయుధ పూజ, వాహన పూజ, శ్రావణమాసం నోములు, వరలక్ష్మీ వ్రతం, నాగుల చవితి నాగపూజ, కార్తీక మాసంలో అభిషేకాదులు, శ్రీరామనవమి కళ్యాణం, సత్యనారాయణ వ్రతం, నరసింహవ్రతాదులు ఇలాటివే. ఏవైనా కోరికలతో చేసే గ్రహ, నక్షత్ర శాంతులు, వ్రతాలు కామ్య పూజలు. పెద్దయెత్తున వ్యక్తిగతంగా గానీ, సమష్టిగా గానీ జరిపే నైమిత్తికాలు, కామ్యపూజలు కూడా ఉన్నాయి. వర్షాలకై జరిపే సహస్ర

ఘటాభిషేకాలు, లోక కళ్యాణంకై జరిపే లక్షపత్రీ పూజ, కోటి కుంకుమార్చనలు, యజ్ఞయాగాదులు అలాంటివి. ప్రశాంతి నిలయంలో దసరాకు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శ్రీ వేద పురుష సప్తాహ జ్ఞాన మహా యజ్ఞాన్ని లోక కళ్యాణం కోసం జరిపిస్తారు. ఇటీవల గ్రామ సేవ పేరిట పరిసర గ్రామాలలో నూతన వస్త్రాలు, భోజనం పొట్లాలు లారీలలో పంపి ఇంటింటికీ పేద, ధనిక భేదం లేక ప్రసాదంగా 'మానవ సేవే. మాధవ సేవ' అని విద్యార్థులచే పంచి పెట్టిస్తున్నారు.

అర్చనలో అర్చామూర్తి అవసరం వుంటుంది. సత్యనారాయణ వ్రతంలో పటం, కలశం, ప్రతిమ సత్యనారాయణునికి ప్రతీకలు. పసుపు గౌరమ్మ వినాయకునికి ప్రతీక.

భగవంతునికి రూపాలయిదని ఒక మతం :

1. గ్రంథ రూపం : పవిత్ర గ్రంథాలను దైవ స్వరూపంగా భావిస్తారు. సిక్కులకు గ్రంథ సాహెబ్ గురువు, దైవం.

2. పురాణ మూల రూపం : పురాణాలు వర్ణించే అసలైన నిరాకార, నిరామయ పరబ్రహ్మం.

3. అర్చామూర్తి రూపం : పురాణాలలోని అవతారాల మూర్తులను, ఇతర దేవతామూర్తులను అర్చా మూర్తులుగా స్వీకరించడం వుంది. రామ, కృష్ణ, నరసింహాదులు అవతార మూర్తులు. వినాయక, సుబ్రహ్మణ్య, దేవి మొదలగునవి పురాణోక్తమూర్తులు. శివునికి పూజ లింగ రూపంలోనే.

4. ప్రపంచంలో సకల ప్రాణి కోటిలో అంతర్యామిగా తానే భోజ్యంగా, పూజ్యంగా వుండేది.

5. సాధకుని శరీరంలోని ఆత్మ : భోక్తగా వుండేది.

వీనిలో సాధకులకు బాహ్యపూజకు ఉపకరించేది అర్చామూర్తి రూపం వొకటే. అంతర పూజకు ప్రతీకలేగాక, నిరాకార, నిర్గుణ పర బ్రహ్మంగానీ, సాధకుని ఆత్మస్వరూపంగానీ ఉపకరిస్తాయి.

అగ్నిర్దేవో ద్విజాతీనాం

మునీనాం హృది దైవతమ్

ప్రతిమా స్వల్ప బుద్ధీనాం

సర్వత్ర సమదర్శినః - ఉత్తర గీత

''వేద ప్రకారం అగ్నికార్యం నిర్వహించే ద్విజులకు అగ్నే దైవం. మునులకు వారి హృదయంలోనే దైవ సాక్షాత్కారం వుంటుంది. అల్పబుద్ధులకు (నిర్గుణ, నిరామయ రూప భావన చేయ నశక్తులయిన వారికి) ప్రతిమ (విగ్రహాలలో)ల్లోనే దైవం వుంటాడు. సమదర్శినులయిన వారికి అంతటా దైవమే'' అని ఉత్తర గీతలో చెప్పారు. సమదర్శులు అందరి పట్లా సమదృష్టికలవారు. జీవన్ముక్తులు. (జీవించి యుండగానే ముక్తిని సాధించుకోగల్గినవారు)

పూజా చతుర్విధప్రోక్తం
మంత్ర తంత్ర భేదేరపిః
ఆగమం కారణం చైవ
నిత్యం నైమిత్తికం తథా

-పూజలు మంత్రాలనూ, తంత్రాలనూ బట్టి నాలుగు రకాలు.

1. ఆగమాల ననుసరించి విధిగా చేసేవి. దేవాలయాలలో నిత్యపూజ, ధూప, దీప, నైవేద్యాదులు-యజ్ఞ యాగాదులు.

2. కోరిక కారణంగా చేసే కామ్యకర్మలు. కొడుకు పుట్టాలని చేసే పుత్ర కామేష్టి వంటివి.

3. నిత్యం చేయవలసిన అగ్నికార్యం, అర్ఘ్య ప్రదానం మొదలైనవి.

4. నిమిత్తాన్ని బట్టి ఆచరించేవి. గ్రహణ కాలంలో చేసే జపాలు, ఉపవాసాలు, గ్రహణ మోక్షం తర్వాత జరిపే శుద్ధి చర్యలు మొదలైనవి.

ఆది శంకరాచార్యులవారు షణ్మతాచారాలను సమన్వయం చేస్తూ పంచాయతన పూజా సంప్రదాయాన్ని ఏర్పరచారు.

ఇందులోని దేవతలు ఐదుగురు. వారు. 1. గణపతి 2. శివుడు 3. సూర్యుడు 4. పార్వతి 5. విష్ణువు. వీరిలో ఆయా పంచాయతనాలలో ప్రధాన దైవం మధ్యలో వుంటే మిగిలిన వారు ప్రధాన దైవత్వాన్ని బట్టి నిర్ణీతమైన దిశలలో వుంటారు. అరసవిల్లిలోని సూర్యనారాయణ దేవాలయం సూర్య పంచాయతనం. ఇక్కడ నరసింహస్వామి (విష్ణువు అంశతో), గణపతి, పార్వతీ దేవి, శివుడు చుట్టూ ఉండగా, కేంద్ర స్థానంలో ఉన్న ప్రధాన అర్చామూర్తి సూర్యనారాయణ స్వామిది. పంచాయతనం ఏర్పాటు పంచ భూతాల ననుసరించి వుంటుంది.

దేవత	పంచభూతాలు	అందించే వరం
1. వినాయకుడు	పృథ్వి	అవిఘ్నం
2. శివుడు	జలం	జ్ఞానం
3. సూర్యుడు	తేజస్సు (అగ్ని)	ఆరోగ్యం
4. పార్వతి	వాయువు	ధనం
5. విష్ణువు	ఆకాశం	ప్రేమ

పూజాస్థానాలు పదకొండని చెప్పబడ్డాయి : (1) సూర్యుడు (2) అగ్ని (3) విప్రుడు (4) గోవు (5) వైష్ణవులు / శైవులు (భక్తులు) (6) ఆకాశం (7) వాయువు (8) జలం (9) భూమి (10) ఆత్మ (11) సర్వభూతాలు (జీవులు)

శాస్త్రాలు అనంతం. ఆయుర్దాయం స్వల్పం. కనుక హంస పాలను తీసికొని నీటిని వదిలినట్లు వివేకి సారాన్ని గ్రహించి అనుష్ఠానానికి (ఆచరణకు) ఉపక్రమించాలి అని భగవానులు ఉత్తరగీతలో తెలిపారు.

ఒకసారి ఒకరు ఒక స్వాములవారిని దర్శించారు.

'స్వామి! నేనెన్నో చదివాను. కాని శాంతి లభించడం లేదు', అన్నాడాయన.

'భజగోవింద శ్లోకాలు చదివారా?'

'ఆహా!'

'పంచదశి'

'ఆహా!'

'వివేక చూడామణి'

'ఆహా!'

'యోగవాశిష్ఠం?'

'ఆహా! ఏం చదవమంటారింకా?'

'ఏమీవద్దు. చదవడం మానేయండి విచారం చేస్తుండండి' అన్నారు స్వాములవారు.

ప్రక్కనే వున్న ఆయన శిష్యుడు 'అంటే స్వామి మిమ్మల్ని రుబ్బడం చాలు, ఇడ్లీ వేసికొని తినమంటున్నారు' అని భాష్యం చెప్పాడు. అంటే, 'అనుష్ఠానానికి దిగండి' అని. అనుష్ఠానం బాహ్యం, అంతరం అని రెండు రకాలు. బాహ్యంగా చేసే అనుష్ఠానానికి కొన్ని పద్ధతులు, ఆచారాలు, నియమాలు పాటించాలి.

అవి మన ఇంటికెవరైనా అతిథి వస్తే మనం చేసే మర్యాదలను పోలి వుంటాయి. ఇవి ప్రధానంగా షోడశోపచార పూజను ఆలంబనగా చేసికొని సాగుతాయి. అతిథి రాగానే ఆహ్వానిస్తాం. కాళ్లు కడుక్కోడానికి నీళ్ళిచ్చేవాళ్ళదివరకు. మంచి తీర్థం ఇచ్చేవారు. మంచం వాల్చి 'కూచొండి' అనేవారు. ఇలా అతిథి సత్కారం మొదలయి, స్నానం, భోజనం, తాంబూలం, విశ్రాంతి దాకా సాగేది. అర్చామూర్తికి జరిపే షోడశోపచారాలు కూడా నిజంగా ఆరాధనీయుడైన వ్యక్తి మన ఇంటికి వస్తే ఎలా అతిథి సత్కారం చేస్తామో, అలాగే సాగుతాయి. ఆహ్వానం (ఆవాహన), ఆసనం, పాద్యం, అర్ఘ్యం, ఆచమనం, స్నానం, వస్త్ర యుగ్మం, యజ్ఞోపవీతం, గంధం, పుష్పం, ధూపం, దీపం, నైవేద్యం, తాంబూలం, నీరాజనం, సువర్ణ మంత్ర పుష్పంతో ఆత్మ ప్రదక్షిణ నమస్కారం - ఇలా నడుస్తాయి ఈ ఉపచారాలు. అర్చనలో భాగంగా జరిపే ఈ ఉపచారాలలో మంత్రం, తంత్రం, యంత్రం మొదలయిన

వాటికి పాత్ర వుంటుంది. అష్టోత్తర నామాలు, సహస్రనామాలు, పురుష సూక్తం, వివిధ స్తోత్రాలు పూజలో చోటుచేసికొంటాయి.

షోడశోపచార పూజ చాలా ప్రాచీన కాలం నుండీ వస్తున్నది. సింహాచలంలో లభించిన క్రీ.శ. 1448 నాటి ఒక శాసనంలో షోడశోపచారాల జాబితాను ఇలా ఇచ్చారు : 1. ఆవాహన 2. ఆసనం 3. పాద్యం 4. అర్ఘ్యం 5. ఆచమనం 6. స్నానం 7. వస్త్రద్వయం 8. యజ్ఞోపవీతం 9. గంధం 10. పుష్పం 11. ధూపం 12. దీపం 13. నైవేద్యం 14. తాంబూలం 15. నీరాజనం 16. ఆత్మ ప్రదక్షిణ నమస్కారం (మంత్ర పుష్పపారాయణతో). ఈ 16 భాగాలనూ కలిపి 'తిరువారాధన' అనేవారని 1561 నాటి మరొక శాసనం తెలుపుతోంది.

షోడశోపచార పూజా సమయంలో ధ్యాన, ఆవాహనాది ఉపచారాలను జరిపే ముందు ఉపనయన మయిన వారు (వేద మార్గంలోని వారు) పురుష సూక్త మంత్రాలనూ, ఉపనయనం కానివారు పురాణ మార్గంలోని వారు స్తుతి మంత్రాలనూ పఠించి, అర్చన చేయడం సంప్రదాయంగా వుంది.

పూజా ప్రారంభానికి ముందు విధిగా దీపారాధన చేయాలి. దీపారాధనకై మట్టి ప్రమిదెలు పెడితే రెండు (ఒక దానిపైన ఒకటి) ఉండాలి. లేదా, కుందులు వాడవచ్చు. ప్రమిదె / కుందిలో ముందుగా రెండు వత్తులను వేయాలి. ఒక్క వత్తి వేయరాదు. కొందరు మధ్య కుంభవత్తి ప్రక్కకు బారువత్తి వేస్తారు. కొందరు రెండూ బారు వత్తులే వేస్తారు. ఏవైనా రెండుండాలి. కొందరు రెండు బారువత్తులు, మధ్యలో కుంభవత్తి - మొత్తం మూడు వత్తులు వేస్తారు. ఇలాటి వాటిల్లో తమ ఇంటి ఆచారాన్ని బట్టిగానీ, పెద్దలు చెప్పినట్లుగానీ నడచుకొనడం

మంచిది. వత్తులకు పమిడి పత్తి (పత్తికాయల నుండి వలిచింది) వాడాలి. ఏకిన పత్తి (పరుపులకు వాడేది) వాడరాదు. అలాగే బాండేజీలకు ఉపయోగించే స్టెరిలైజ్డ్ కాటన్ పనికిరాదు. వత్తులు వేసి, ఆవునేయి వేయాలి. వత్తులను కొంచెం నలిపి వెలిగిస్తారు. నేయి బాగా పీల్చినవి వెంటనే అంటుకోవు. నలిస్తే నేయి కారిపోయి, వెంటనే అంటుకుంటాయి. వెలిగించిన తర్వాత మూడు చోట్ల కుంకుమ బొట్టు పెడతారు. తరువాత మళ్ళీ కొంచెం నేయి వేస్తారు. ప్రమిదె / కుందులను నేలపై కాక తమలపాకుపైనో, మామిడి ఆకుపైనో వుంచాలి. నేయికి బదులు నువ్వుల నూనె వేయవచ్చు. కొందరు వేరు సెనగ, పామోలిన్ నూనెలు పనికిరావంటారు. తరువాత 'శుక్లాంబరధరం'.... వంటి శ్లోకాలను చదువుకొని ఆచమనం చేసి, కేశవనామాలు చెప్పుకోవాలి. ఆపైన భూతోచ్చాటనం చేయాలి. అంటే, మనం అర్చన చేసే ప్రదేశాన్ని అదృశ్యంగా ఆశ్రయించుకొని వుండే భూత పిశాచాది ఆసురీశక్తులను పారద్రోలడం. అందుకు

అపసర్పంతు యే భూతాః
యే భూతాః భూమి భారకాః
యే భూతాః విఘ్నకర్తార
స్తే గచ్ఛంత్యజ్ఞయా హరేః

అన్న శ్లోకం చదివి, నాల్గు వైపుల అక్షింతలు చల్లవలెనని శ్రీ గుండు వెంకటేశ్వరరావుగారు రాశారు.

కొందరు

ఉత్తిష్ఠంతు భూత పిశాచాః
ఏతే భూమి భారకాః
ఏతేషామ విరోధేన
బ్రహ్మ కర్మ సమారభే

అని చెప్పి, అక్షతలను తన వెనుక నుండి, తన ఎడమ చేతి వెనుక వైపు (అది రాక్షస స్థానం - అక్కడ పడేలా) చల్లాలి అని చెబుతారు. తన కుడిచేతి వైపు వెనుకభాగం దేవతల స్థానం. కనుక అక్కడ చల్లకూడదని చెబుతారు.

సంకల్పంలో పూజచేసే వారి గోత్రనామాలే గాక, పూజ జరుగుతున్న స్థల వివరం, పూజ జరిగే నాటి తిథి వార నక్షత్రాదులు వుంటాయి. పూజను యజమాని పక్షాన వేరే పురోహితుడు వచ్చి చేస్తున్నప్పటికీ యజమాని గోత్రనామాలనే చెప్పాలి. సాధారణంగా సంకల్పం ఇలా ఉంటుంది.

మమ ఉపాత్త దురితక్షయ ద్వారా శ్రీ లక్ష్మీనారసింహ దేవతా ముద్దిశ్య శ్రీ లక్ష్మీనారసింహ దేవతా ప్రీత్యర్థం శుభే శోభన ముహూర్తే, శ్రీ మహా విష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్య బ్రహ్మణః ద్వితీయ పరార్థే శ్వేత వరాహ కల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమ పాదే బౌద్ధావతార సమయే (అవతార ప్రసక్తి ఎక్కువగా ఉత్తర హిందూస్థానంలో చెబుతారు, దక్షిణాదిన అరుదు) జంబూద్వీపే భారత వర్షే భరత ఖండే మేరోః దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య ఈశాన్య / వాయువ్య ప్రదేశే కృష్ణా గోదావరియో ర్మధ్యదేశే శోభన స్వగృహే / వసతి గృహే సమస్త దేవతా బ్రాహ్మణ హరి హర మాతృపితృ గురుచరణ సన్నిధౌ

(భగవాన్ శ్రీ సత్యసాయిబాబాలో విశ్వాసం వున్న భక్తులు - సమస్త దేవతా బ్రాహ్మణ హరి హర మాతృ పితృ గురు దేవ రూప భగవాన్ శ్రీ సత్యసాయీశ్వర శుభ దివ్య చరణ కమల సన్నిధౌ అని చేర్చుకోవచ్చు) అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన

.....నామ సంవత్సరే....దక్షిణాయణే / ఉత్తరాయణే

.................ఋతౌ, ...మాసే

.................శుక్ల / కృష్ణ పక్షే ....తిథౌ ....వాసరే.

....................శుభ నక్షత్రే, శుభ యోగే శుభ కరణ ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభ తిథౌ శ్రీ లక్ష్మీ నారసింహ దేవతా ముద్దిశ్య

శ్రీ లక్ష్మీ నారసింహ దేవతా ప్రీత్యర్థం

శ్రీమాన్............గోత్రం............నామధేయః

..........................నామ ధర్మపత్నీ సమేతస్య మమ సకుటుంబస్య, సబాంధవస్య, సమిత్రస్య, సపరివారస్య, క్షేమ, స్థైర్య, ధైర్య, వీర్య, విజయ, అభయ, ఆయురారోగ్య ఐశ్వర్య అభివృధ్యర్థం, ధర్మార్థ కామ మోక్ష చతుర్విధ పురుషార్థ ఫలా వాప్త్యర్థం జగత్కళ్యాణ సిధ్యర్థం సంభవ ద్భిద్రవ్యైః సంభవద్భిః పదార్థైః సంభవితానియనేన యధా శక్తి ధ్యానా వాహనాది షోడశాపచార పూజాం కరిష్యే' అని చెప్పి గ్లాసులోని జలాన్ని తాకాలి.

షోడశోపచార పూజ జరిపేటప్పుడు ప్రతి అంశానికీ మంత్రం, యంత్రం, తంత్రం వుంటాయి. మంత్రం అంటే పురుష సూక్తం నుండి తీసికొన్న భాగం. అది పఠించి, మళ్లీ స్తుతి శ్లోకాన్ని విడిగా చదవాలి.

కలశస్థాపనకు వేసే ముగ్గు యంత్రం. అది శ్రీచక్రానికి, సుదర్శన చక్రానికి ప్రతీక. ఆపైన జరిపే క్రియ తంత్రం. ఉదాహరణకు, అవాహన చేయడానికి వేద మార్గం వారు

ఓం సహస్ర శీర్షా పురుషః

సహస్రాక్షః సహస్రపాత్

సభూమిం విశ్వతో వృత్వా

అత్యత్తిష్ఠద్దశాంగుళం

అను పురుష సూక్త మంత్రాన్ని సుస్వరంగా చదవాలి. ఆపైన

'జోతిశ్శాంతం సర్వలోకాంతరస్థం

ఓంకారాఖ్యం యోగి హృధ్యాన గమ్యం'

అనే స్తుతి మంత్రం చెప్పాలి. ఆ తరువాత

'సాంగం సాయుధం సవాహనం

సశక్తిం భక్తి సేవ్యం పత్నీ

పరివార సమేతం శ్రీలక్ష్మీ

నారసింహస్వామినే ఆవాహయామి'

అని ఆవాహన చేయాలి. ఇదంతా మంత్ర భాగం. అవాహన సమయంలో దేవతలను గంట మ్రోగించి ఆహ్వానించాలి. తర్వాత అక్షతలు చల్లాలి (అదంతా తంత్రం) కొందరు ప్రయోగ శాస్త్రం ప్రకారం నరసింహార్చన చేస్తారు. అలా చేసే వారు ఆవాహన సమయంలో నరసింహస్వామికి అక్షతలు వేయరు, దానికి బదులు పూలు వేస్తారు.

పురాణ మార్గంలో (ఉపనయనం చేసికొనని వారిది పురాణ మార్గం. వారికి వేదాధ్యయనం ఉండదు కనుక వారు చేసే పూజలో వేద మంత్రాలైన పురుష సూక్త మంత్రాల వినియోగం ఉండదు) పూజ చేసే వారు పురుష సూక్త మంత్రం చదవరు. స్తుతి మంత్రం చెప్పి 'సాంగం.... ఆవాహయామి' - అని ఆవాహన చేస్తారు. (గంట, పూలు మామూలే)

సంకల్పం తరువాత పూజ ప్రారంభించే ముందు విఘ్నేశ్వర పూజ, కలశారాధనం చేస్తారు. ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం విఘ్నేశ్వర పూజాం కరిష్యే అని జలాన్ని తాకాలి, తర్వాత తదంగ కలశారాధనం కరిష్యే అని మళ్ళీ నీళ్ళను తాకాలి. కలశానికి మూడు వైపుల గంధం రాసి బొట్టు పెట్టాలి. కలశారాధన శ్లోకాలు చదివి, కలశోదకాన్ని ఒక పూవుతో గాని, తమలపాకుతో గానీ అర్చామూర్తి పైనా, పూజా ద్రవ్యాలపైనా, తన పైనా, తన భార్యపైనా చల్లాలి. కొందరు వినాయక పూజకు బదులు వైష్ణవాచారం ప్రకారం విష్వక్సేన పూజ చేస్తారు. గణపతి / విష్వక్సేనుల పూజకు కూడా ఆవాహనాది షోడశోపచారాలు వుంటాయి. కాక పోతే, పురుష సూక్త మంత్రాలు, స్తుతి మంత్రాలు లేకుండా క్లుప్తంగా పూర్తిచేస్తుంటారు.

ధ్యాయామి : ధ్యాన మంత్రం చదివి నమస్కారం చేయాలి.

ధ్యాన మంత్రాలు చాలా వుంటాయి. సందర్భాన్ని బట్టీ, సంప్రదాయాన్ని బట్టీ తగిన ధ్యాన మంత్రాన్ని పెద్దల వల్ల తెలుసుకొని పఠించడం మంచిది.

వేద మంత్రాలను తెలిసిన వారి వద్దకు పోయి స్వర యుక్తంగా పారాయణ చేసే పద్ధతి నేర్చుకొని వచ్చి సుస్వరంగా చదవాల్సి వుంటుంది.

స్తుతి మంత్రాలను మంచి ఉచ్చారణతో చదివితే చాలు :

ఆవాహయామి : ఆగమార్ధంతు దేవానామ్ గమనార్థంతు రాక్షసామ్ కురు ఘంటా రవం తత్ర దేవతాహ్వాన లాంఛనమ్ (రాక్షసులను వెళ్లగొట్టడానికీ, దేవతలను ఆహ్వానించడానికీ గంటను మ్రోగిస్తూ వున్నాను. ఇది దేవతలకు ఆహ్వాన లాంఛనం), అని గంట మ్రోగించి, అక్షతలు చల్లాలి.

రత్నసింహాసనం సమర్పయామి : అక్షతలు

పాద్యం (కాళ్లు కడుగుకొను నీళ్లు) **సమర్పయామి**

- కలశంలోని పూవుతో నీళ్లు చల్లాలి.

అర్ఘ్యం (చేతులు కడుగుకొనునీళ్లు) **సమర్పయామి**

ఆచమనీయం (ముఖం కడుక్కొని, పుక్కిలించుటకు కొంచెం నీరు, తాగుటకు నీళ్లు) **సమర్పయామి.**

కలశోదకాన్ని పూవుతో చల్లాలి.

స్నానం

(అ) **శుద్ధోదక స్నానం సమర్పయామి** (కలశోదకం)

(ఆ) **పంచామృత స్నానం సమర్పయామి** (పంచామృతాలు) (తేనె, పెరుగు, పాలు, నెయ్యి, చక్కెర, కలిపి పంచామృతాలు చేస్తారు)

ఓం నమో శ్రీ నారసింహాయ మొదటి సంపుటం చదివి, ఉత్సాహంగా రెండవ సంపుటం కొన్నాము. కాని నిరాశ ఎదురైంది. మీరింత నాస్తికులని అనుకోలేదు.

–మీనాక్షి, విశాఖపట్నం,

(ఇ) **పునఃశుద్ధోదక స్నానం సమర్పయామి.** (కలశోదకం)

(ఈ) **ఫలోదకస్నానం,** (కొబ్బరి కాయ కొట్టిన నీరు)

- ఇత్యాదులు అవకాశాన్ని బట్టి చెయ్యొచ్చు. (ఫలరస స్నానం చేయిస్తే, ఆ తర్వాత శుద్ధోదక స్నానం తప్పని సరి.)

వస్త్రయుగ్మం సమర్పయామి జత బట్టలు పెట్టాలి. ఒకటి పనికిరాదు. బట్టలకు బదులు పత్తితో చేసిన పొడుగాటి వత్తి - అక్కడక్కడ కుంకుమ అద్ది చేతితో వత్తినది -వేస్తారు.

యజ్ఞోపవీతం సమర్పయామి ప్రత్తితో చేసినది - వస్త్ర విషయంలో వేసిన దాని వంటిది వేయాలి.

గంధం ధారయామి గంధం, పసుపు, కుంకుమ చల్లాలి.

అలంకారంలో భాగంగా వైష్ణవులు స్వామి నుదుట తిరుమణితో ఊర్ధ్వపుండ్రాలను (పంగనామాలు) దిద్దుతారు. ఇందులో వడగలై అనీ, తెంగలై అని రెండు రకాలున్నాయి. మధ్వులు బొట్టుకు గంధం వాడతారు.

పుష్పాణి పూజయామి

నానా విధ పరిమళ పుష్ప, పత్రాలు సమర్పించ వచ్చును. సువాసన గల పూవులను, పత్రిని వాడాలి. సువాసన వున్నా మొగలి పూలను వాడరు. (శ్రీ కూర్మంలో దీనికి మినహాయింపు)

మీరిచ్చిన 'ఓం నమోశ్రీ నారసింహాయ,' రెండవ సంపుటం చదివే ప్రయత్నం చేశాను. నావల్ల కాలేదు. పుస్తకాలు చదివే ఆసక్తి వున్న ఒక మిత్రునికిచ్చాను.

–పి. యస్. ప్రకాశరావు, విజయవాడ

పూలతో పూజ చేసే సమయంలో అష్టోత్తర నామాలు గానీ, సహస్ర నామాలు గానీ చదువుతూ పూజ చేయడం పరిపాటి. నామ స్మరణ కలియుగంలో ముక్తికి బంగారుబాట. **నామానియే మహేశస్య ధ్రువమ ప్రజ్ఞానతో పివాతేషాం కరతలే ముక్తిః** అంటే పరమేశ్వరుని నామాలను తెలిసిగానీ, తెలియక గానీ ఎవరైతే స్మరిస్తున్నారో వారికి స్మరణ మాత్రంతోనే ముక్తి లభిస్తుంది. అజామీళుడు తన కొడుకులను 'నారాయణ' అని తన అంత్యకాలంలో పిలిచి మరణించాడు. అప్పుడు విష్ణుదూతలు వచ్చి, యమ కింకరుల నదలించి అతనిని వైకుంఠానికి తీసికొని పోయారు.

కలౌ ర్నామైన నామైవ నామైవ గతిరన్యథా

-కలియుగంలో నామం తప్ప మరో దారి లేదు.

పూజ సమయంలో ఉపయోగించే పత్రికి కొన్ని నియమాలున్నాయి.

'నృసింహశ్చ పూజయాం నిషిద్ధం కేతకీద్వయం' అన్న వచనం ప్రకారం నరసింహస్వామిని మొగలి పూలతో పూజించరాదు. యమపత్రం (తాని ఆకు) ఏ దేవత పూజకూ పనికిరాదు. కొందరు సూర్యునికి మారేడు, గణపతికి తులసి పనికి రాదంటారు. కాని వినాయక చవితి పత్రికి సంబంధించిన పద్యాలలో 21 రకాల పత్రుల్లో తులసి కనుపిస్తుంది. అమ్మవారికి మందార పుష్పం పనికిరాదని కొందరు, అసలా పువ్వే ఇష్టమని మరి కొందరూ అంటారు. నరహరి ఉగ్రరూపం కనుక కొందరు నరసింహ ప్రయోగ యజ్ఞ సమయంలో ఆవాహనకు అక్షతల బదులు పూలను వాడతారు.

ఆభరణాని సమర్పయామి నగలు సమర్పించాలి. లేదా ప్రత్యామ్నాయంగా అక్షతలు వేయాలి.

ధూప మాఘ్రాపయామి అగరు బత్తి వెలిగించి మంట ఆరి, పొగ వచ్చిన తర్వాత చూపించాలి.

దీపం దర్శయామి మొదట వెలిగించిన దీపం కాక వేరొకటి వెలిగించి చూపాలి.

నైవేద్యం సమర్పయామి ఫలంగానీ, కొబ్బరి కాయ కొట్టిగానీ, బెల్లం ముక్కగానీ, నివేదన చేయవచ్చు. తరువాత భోజనం వడ్డించిన విస్తరిని మహా నైవేద్యంగా సమర్పించవచ్చు. గాయత్రీతో నీళ్ళు చల్లి, ఔపోసనం తిప్పి, పంచ ఆహుతులతో, అంటే ఓం ప్రాణాయ స్వాహా। ఓం అపానాయ స్వాహా। ఓం వ్యానాయ స్వాహా । ఓం ఉదానాయ స్వాహా। ఓం సమానాయ స్వాహా । ఓం బ్రహ్మణే స్వాహా । ఓం మధ్యే మధ్యే ఉదక పానీయం సమర్పయామి అని పూవుతో నీళ్ళు చల్లాలి. తరువాత - హస్తౌ ప్రక్షాళయామి । పాదౌ ప్రక్షాళయామి । ఆచమనీయం సమర్పయామి అని నీటిచుక్క పూవుతో వదలాలి.

'మనం నివేదన చేసే ఆహారాన్ని దేవతలు తింటారా? తినటల్లేదనే సంగతి మనకు ప్రత్యక్ష సత్యమే. అయితే ఇక్కడ ఒక సంగతి మనం తెలుసుకోవాలి. మనశాస్త్రాలు చెప్పిన ప్రకారం నరులు కాక ఈ విశ్వంలో దైవీశక్తులు (Positive Forces), ఆసురీ శక్తులు (Negative forces) ఉన్నాయి. దైవీశక్తులను దేవతలనీ, ఆసురీ శక్తులను రాక్షసులనీ అంటున్నాము. ఈ ఇద్దరూ కాక పితృదేవతలున్నారు. వీరందరికీ నరులకువలె భోజనాన్ని నోటితో కబళించడం లేదు. వీరు భోజనం చేయుడమంటే వాసన చూడడమే. దానితోనే ఆ ఆహారం వారికందుతుంది. దేవతలను ఆహ్వానించేటప్పుడు సంకల్పం చేసి అక్షతలను తాకి ఆహ్వానించాలి. అప్పుడు అక్కడికి ఒక్క దేవతలే వస్తారు

తప్ప పితృదేవతలు, రాక్షసులు రారు. ఆ నివేదనను వాసనామయ భోజనంగా దేవతలు స్వీకరిస్తారు. సంకల్పం చేసి, అక్షతలను కాక తిలలను తాకితే, పితృదేవతలు వస్తారు. దేవతలూ, రాక్షసులూరారు. పితృదేవతలు కూడా వాసనామయ భోజనం నివేదనను స్వీకరిస్తారు. దేవతలు వాసనచూసి వదిలింది ప్రసాదం. అందరికీ తప్పక తినతగినది. తినవలసినది. పితృదేవతలు మూ చూసి వదిలిన దానిని (పిండాలను) అగ్నిలోనో, జలంలోనో వేస్తారు. మిగిలిన ఆహారాన్ని పితృశేషంగా స్వీకరిస్తారు. పితృశేషాన్ని అంతా తినరు; ఆహితాగ్నులు స్వయం పాకమే తింటారు. ఏదైనా దేవతను ఉపాసన చేసే వాళ్లు కూడా పితృశేషం తినరు. సంకల్పం చేసిన తర్వాత అక్షతలను కాని, తిలలను కాని తాకకుండా నివేదన చేసినవి ఏమవుతాయి? అవన్నీ రాక్షసులకు చెందుతాయి. రాక్షసులు మూ చూసి విడచినవానిని తినరాదు. దేవతలకు, పితృదేవతలకు నివేదన దేవభాష అయిన సంస్కృత భాషలోనే జరుపుతారు', అని అమరావతి సిద్ధాంతిగా ప్రసిద్ధి చెందిన శ్రీ చిల్లా రాధాకృష్ణ శర్మగారు చెప్పారు. నివేదన చేసే పదార్థాలు రెండు రకాలు : ప్రకృతి ఇచ్చేపండ్లు, పూలు, నీళ్లు ఒకరకం; మానవులు వండేవి రెండవరకం. మొదటి రకం నిత్యశుద్ధం, రెండవరకంలో స్థలశుద్ధి, పాకశుద్ధి, భావశుద్ధి కలవి మాత్రమే నివేదించతగినవి. వండే స్థలం శుద్ధి చేయబడినదైతే స్థల శుద్ధి ఉన్నట్లు. వండేపాత్రలు, పదార్థాలు, వండేవాళ్లు శుచిగా ఉండడం పాకశుద్ధి, ఆహార పదార్థాలను సరఫరా చేసిన వారు, వండిన వాళ్లు, వడ్డించినవాళ్లు సద్గుణ, సాత్విక భావసంపన్నులైతే భావ శుద్ధి ఉన్నట్లు. అలాంటివే నివేదనకు అర్హం. ప్రజాపిత బ్రహ్మకుమారీ శాఖ వాళ్లు ఆహారశుద్ధిని అలాపాటిస్తున్నారు.

తాంబూలం సమర్పయామి రెండు తమలపాకులు, రెండు పీటీ వక్కలు పెట్టి తాంబూలమివ్వాలి. లేదా, ప్రత్యామ్నాయంగా అక్షతలు చల్లాలి.

నీరాజనం సమర్పయామి హారతి కర్పూరం వెలిగించాలి. తర్వాత 'నీరాజనానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి' అని ఒక నీటి చుక్కను ఉద్ధరిణితో హారతికి చూపి ప్రక్కన వదలాలి. హారతిని దేవునికి అద్ది, మన మంతా కళ్లకద్దుకోవాలి. (ప్రశాంతి నిలయవాసులు శ్రీ స్వామిశాస్త్రి గారు హారతిని దేవుని కద్దరాదంటారు.)

సువర్ణ మంత్ర పుష్పం సమర్పయామి సుస్వరంగా మంత్ర పుష్పం చదవాలి.

ఆత్మ ప్రదక్షిణ నమస్కారం సమర్పయామి అనే సమయంలో కుడిగా ప్రదక్షిణ చేస్తూ 'యాని కానిచ పాపాని జన్మాంతర కృతానిచ । తాని తాని వినశ్యన్తి । ప్రదక్షిణ పదేపదే । పాపోహం పాప కర్మాణాం । పాపాత్మా పాప సంభవః । త్రాహిమాం కృపయా దేవా । శరణా గత వత్సలా । అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమః తస్మాత్కారుణ్య భావేన రక్ష రక్ష జనార్దన' అని చదవాలి.

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా మనల్ని మనం 'పాపాత్మా, పాప సంభవాః' అని అనుకోడాన్ని అనుమతించరు. దానికి బదులు **ప్రాప్తోహం ప్రాప్తకర్మాణాం ప్రాప్తాత్మా ప్రాప్త సంభవః** అని మార్చి ఈ శ్లోకాన్ని పఠించమంటారు. మన జన్మకు ప్రారబ్ధం (ప్రాప్తం) కారణం కాని పాపం కాదు. ఆత్మకు పుణ్య పాపాలంటవు. మనం పాపాత్ములమని అనుకోవడం తగదు అని స్వామి చెబుతారు. తరువాత '**సమస్త రాజోపచార, భక్త్యోపచార, శక్త్యోపచారాన్** సమర్పయామి' అని చెప్పాలి. ఆ తర్వాత **యస్య స్మృత్యాచ నామోక్త్యా । తపః పూజా క్రియాదిషు॥ న్యూనం**

సంపూర్ణతాం యాతి॥ సద్యోవందే తమ చ్యుతం॥ మంత్రహీనం క్రియాహీనం భక్తి హీనం జనార్దన॥ యత్పూజితం మయాదేవ । పరిపూర్ణం తదస్తుతే । అని అక్షింతలు, నీళ్ళు వదలి పెట్టాలి.

ఉత్తర పూజలో ఛత్రమాచ్ఛాదయామి । చామరం వీచయామి । గీతం శ్రావయామి । నృత్యం దర్శయామి । ఆందోళికా నారోహయామి । అశ్వమారోహయామి । సమస్త రాజోపచారాన్, దేవోపచారాన్, భక్త్యోపచారాన్ సమర్పయామి - అంటూ అక్షతలు వేయాలి.

అనయాధ్యానా వాహనాది షోడశోపచార పూజయాచ భగవాన్ శ్రీ లక్ష్మీ నారసింహస్వామినే సుప్రీతో, సుప్రసన్నో, వరదో భవతు. శ్రీ లక్ష్మీ నారసింహస్వామి ప్రసాదం శిరసా గృహ్ణామి (పూజ చేసిన పూలు, అక్షతలు తల దాల్చాలి) ఆ తరువాత ప్రసాదాలు తీసికొని ఉద్వాసన చెప్పవచ్చు. ఉద్వాసనకు ముందు కొందరు

- ఇదం సర్వపూజా కర్మఫలం । శ్రీ లక్ష్మీ నారసింహ చరణార విందార్పణ మస్తు - అని ఫల దానం చేస్తూ అక్షతలు, నీళ్లు విడవడం వుంది. మరి కొందరు - పై విధంగా చెప్పినా, చెప్పక పోయినా కాయేన వాచా మనసేంద్రియైర్వా । బుధ్యాత్మనావా ప్రకృతే స్వభావాత్ । కరోమి యద్యస్సకలం పరస్మై । నారాయణేతి సమర్పయామి । శ్రీమన్నారాయణాయేతి సమర్పయామి । అని అక్షతలు, నీళ్ళు విడుస్తారు.

ఉద్వాసనకు **యజ్ఞేన యజ్ఞమయ జంత దేవాః తాని ధర్మాణి ప్రథమాన్యాసన్ తేహనాకం మహిమాన స్సచంతే యత్ర పూర్వే స్యాధ్యాస్సంతి దేవాః** అనే శ్లోకం చదివి, పీఠాన్ని కొద్దిగా కదిలించి **ఉద్వాసయామి** అని వుద్వాసన చెప్పాలి.

అయితే కొందరు ఈ శ్లోకార్థానికీ, ఉద్వాసనకూ సంబంధం లేదని అంటారు. ఈ శ్లోకం వేదంలో పశుకర్మలో ఒక చోట వస్తుంది. నిత్యం అగ్ని కార్యం చేసే ద్విజుల వద్ద శ్రౌతమైన అగ్ని వున్నా, అరణిని మథించి పుట్టించిన అగ్నిని దానితో కలిపి యజ్ఞానికి వాడతారు. అలాంటి అమూల్యమైన కర్మలను (రెండు అగ్నుల సంయోగంతో కూడిన వాటిని) ధర్మాలు అని వేదం స్పష్టం చేసింది. ఇదీ ఈ శ్లోకార్థం. యాగం చేసేవాడు ధార్మికుడు. వేదం వల్ల లభించే పార లౌకికమైన ఫలాన్ని ఎవరూ చూడక పోయినా, వేదంలో విశ్వాసముంచి యాగ కర్మ చేస్తున్న యజమానిని ఇయం ధార్మికః ఇతి సమాచక్షతే లోకే (లోకులు ఇతడే ధార్మికుడని అంటున్నారు) అని చెప్పారు శాస్త్రంలో.

అందుచేత కొందరు దానికి బదులుగా '**గచ్ఛ గచ్ఛ సుర శ్రేష్ఠ స్వస్థాన పరమేశ్వర ఇష్టకామ్యార్థ సిధ్యర్థం పునరాగమనాయచ**' అని చదువుతారు. (పరమేశ్వర! నీ స్వస్థానానికి వెళ్లు. కోరిన కోర్కెలు ఇచ్చేందుకు మళ్లీరా!)

కొంతమంది ''ఆవాహనం నజానామి నజానామి విసర్జనం పూజాక్రమం నజానామి । క్షమస్వ పరమేశ్వర।'' (అర్థం : ఆవాహనం చేయడం, ఉద్వాసన చెప్పడం, పూజ చేయడం ఇవేవీ నాకు తెలియదు స్వామీ, క్షమించు) అని గానీ, ''అపరాధ సహస్రాణి । క్రియంతే అహర్నిశం। మయా దాసోయ మితిమాం మత్వా క్షమస్వ పురుషోత్తమ।'' (అర్థం : రాత్రింబగళ్లు వేలాదిగా అపరాధాలు చేస్తున్నాను, దాసుణ్ణి, నన్ను క్షమించు పరమేశ్వరా!) అని గానీ, ''అజ్ఞానాద్విస్మృతేర్భ్రాం్యం। తాం యన్న్యూన మధికం కృతం తత్సర్వం క్షమ్యతాం దేవ ప్రసీద పరమేశ్వర।'' - అనే శ్లోకాలు ముందు చదివి ఆపైన పైన ఇచ్చిన 'గచ్ఛగచ్ఛ.... పునరాగమనాయచ' చదువుతారు.

సర్వాంతర్యామి, నిరాకార నిరామయ అనిర్వచనీయ బ్రహ్మాన్ని ఇలా ప్రతిమాదులందు ఆరోపించుకొని చేసే అర్చన సాధనలో తొలిమెట్టే. దీనిని ఎంతవరకు చేయాలి?

'యావన్న వేద స్వహృది సర్వభూతేష్వవస్థితమ్'

ఎంతవరకు అన్ని ప్రాణులలో ఉన్న పరమాత్మను నీ హృదయంలోనే ఉన్నవానిగా తెలుసుకోలేక పోయావో, **'అర్చనామర్చయేత్తావత్ ఈశ్వరమ్ మామ్ స్వకర్మకృత్'** అంతవరకు ప్రతిమాదులను ఆలంబనగా చేసికొని అర్చన చేయాలి అని శాస్త్రం.

వ్రతాలు పూజలు చేసుకునే వాళ్లలో కొందరు "శ్రమపడి ఇంత గొప్పగా వ్రతం చేస్తుంటే, ఎవరూ చూడటల్లేదు. ఎవరి ముచ్చట్లలో వాళ్ళున్నార"ని విసుక్కుంటారు. పూజ చేసేటప్పుడు తాను గొప్పగా చేస్తున్నానుకోవడం పనికిరాదు. మరెవరైనా వచ్చి "ఆహా ఈయన ఎంత గొప్పగా వ్రతం చేశాడు" అంటుంటే, మన మనసులో 'అవును, చాలా గొప్పగా జరిగింది' అని ఏమాత్రం ఆలోచన వచ్చినా పూజకు క్రౌర్యం పట్టుకొంటుందనీ, ప్రయోజనం లేనిదవుతుందనీ శాస్త్ర వచనం. కనుక ఎవరూ చూడటల్లేదనుకోరాదు. ఎవరు చూడాలి? నీ మనసు చూడాలి. దైవం చూడాలి. సాధనలను గమనించే ఉత్తమ జీవులు చూడాలి. అదృశ్యంగా వుండే వారు గాని, పూజకు హాజరైన వారిలో గాని ఉండే ఉత్తమ జీవులు - వాళ్లూ చూడాల్సిన వాళ్లు. అలాటి జీవులు చూస్తే అలా పూజ చేసే పద్ధతిని గురించి పదిమందికి చెబుతారు. దానిని విన్న వాళ్ల కందరికీ పుణ్యం వస్తుంది. అంతేగాని శ్రమపడి ఖర్చుపడి చేశామనుకోరాదు. పూజలు చేస్తున్నది శ్రమపడి కాదు; ఆనందంగానని ముందు మనమే గ్రహించుకోవాలి.

అర్చనకు ఆలంబనాలుగా

అప్సగ్నే హృదయే సూర్యే । స్థండిలే ప్రతి మాసుచ ॥

ఈప్సితేషు హరేస్సమ్య । గర్చనం మనుభిః స్మృతమ్ ॥

అగ్ని, హృదయం, సూర్యుడు, స్థండిలం, ప్రతిమ

- వీటిలో ఇష్టమైన దానిని దేనినైనా అర్చించవచ్చు అని మనువు చెప్పాడు. (స్థండిలం అంటే దర్భాదులచే సంస్కరించబడిన భూమి అనీ, అగ్ని హోత్రాన్ని ఉంచేందుకై సిద్ధం చేసిన ప్రదేశమనీ శబ్దరత్నాకరం చెబుతోంది.)

స్త్రీలు కూడా భర్త అనుమతితో అర్చన చేయవచ్చు.

మదర్చనంతు కళ్యాణీ!

భర్తుః నియోగః స్తిచేత్

నిత్యమార్యార్చనం కార్యామ్

గౌర్యాః పంచాక్షరేణతు

'ఓ కళ్యాణీ! నీవు నీ భర్త అనుమతితో నిత్యం అర్చనం చేయి.' దేనితో? గౌరీ పంచాక్షరీతో! పురుషులలో ఉపనయనమైన వారికి గాయత్రీ ఎలాగో, స్త్రీలకు 'గౌరీ పంచాక్షరి' అంతటి మహిమాన్వితం. శివ పంచాక్షరి అయిన 'ఓం నమశ్శివాయ' స్త్రీలకు పనికిరాదు. పురుషులు మంత్రాలను నమఃతో మొదలు పెడతారు. స్త్రీలు అలా కాక చివర్లో 'నమో' అని చేర్చాలి. పురుషులకు వలె స్త్రీలు ముందు 'ఓం' చేర్చి మంత్ర జపం చేయరాదు, అని శ్రీ రేమళ్ళ సూర్య ప్రకాశ శాస్త్రి గారు తమ వేదార్థోపన్యాసాలలో చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అంటారు :

"జపస్తపస్తీర్థ సేవా ప్రవర్జ్యా మంత్రసాధనం ॥
దేవతార్చనం చైవ స్త్రీశూద్ర పతితానిషట్"॥

ఆరింటివలన స్త్రీలు, శూద్రులు పతనమౌతారు. అవి 1. జపం, 2. తపం 3. తీర్థయాత్రలు 4. సన్యాసం 5. మంత్రోపాసన 6. దేవతార్చన. ఇవన్నీ పుణ్యకర్మలు కదా! ఎలా పతన హేతువులయాయి? ఉపనయన సంస్కారం పొందిన వారికి జప తపాదులు, మంత్ర, దైవోపాసనలు కర్తవ్యాలు. ఇతరులకు అవి పరధర్మం. అది భయంకరం. స్త్రీలకు 'గౌరీ పంచాక్షరీ' తో అర్చనం అనుమతించారు. ఉపనయన సంస్కారం జరగని వారికి పురాణోక్త ప్రకారం వ్రతాలు, పూజలు చేసుకోవచ్చునని చెప్పారు. తన స్వధర్మం చేసే వారు ఇక ఏ వ్రతాలు, పూజలు చేసుకోనక్కరలేదని చెప్పారు. అంటే, తన స్వధర్మం చేసేవారు ఇక ఏ పూజా చేయనవసరం లేదు. ఉపనయనం చేసికొని, యజ్ఞ యాగాదులు, వేద పారాయణా చేసే వారికి ఏ ఫలితం వస్తుందో అదే ఫలితం తన ధర్మాన్ని ఆచరించే వీరికీ వస్తుంది. కనుక వీరికి వేరే పూజలూ, జపాలూ అక్కరలేదు అని చెప్పారు. ఒక వేళ పూజలు చేసినా క్రొత్తగా వచ్చే ఫలితం ఏదీ లేదు. పరధర్మాన్ని అనుష్ఠించిన ప్రత్యవాయం తప్ప - అంటారు శాస్త్రిగారు.

''ఒక్కొక్కరికి ఒక్కొక్క రకమైన మార్గాన్ని చెప్పినా అన్నీ సమానమే. సంశయం లేదు. అవన్నీ వారి వారి అధికార తారతమ్యాన్ని బట్టి చెప్పిన భేదాలేగాని అసలు ఫలం చివరకు అందరికీ ఒకటే. (అధికారి విభేదేన మార్గామానం నసంశయః) అన్నారు. అదీగాక, శ్రవణం, స్మరణం, నామ సంకీర్తన, భజన వంటి మార్గాలకు అందరికీ అధికారం వుంది'' అంటారు శ్రీ శాస్త్రి.

అర్చనలో ప్రధానం మనసే. భగవంతుడు భావగమ్యుడు కాని పూజా సామాగ్రి వలన చేరుకో వీలయిన వాడు కాదు. బంగారు పూలతో పూజ చేసినా, గన్నేరు పూలతో చేసినా ఆయన చూసేది మనసే గాని పూజ పుష్పాల ఖరీదు కాదు. స్త్రీ శూద్రులకు మంత్ర తంత్ర సహితార్చనను కొన్ని స్మృతులు నిషేధించినా, భక్త కన్నప్ప చేసిన పూజను పరమేశ్వరుడు స్వీకరించాడు. కన్నప్ప పూజ అశాస్త్రీయం అని గానీ, అతడికి పూజలు చేసే అర్హత లేదని గానీ స్వామి నిరాకరించలేదు. కారణం కన్నప్ప భక్తి. అది లేకుండా మనం ఎంత శాస్త్రోక్తంగా పూజించినా వ్యర్థమే. మనం అగ్నికార్యం చేసినా, అర్ఘ్యప్రదానం చేసినా, యజ్ఞం చేసినా, అర్చన చేసినా, ముత్తాలమ్మ బోనాలు చేసినా, ఇంకా ఏం చేసినా ఏం చేస్తున్నా మన్నది కాక, ఏ భావనతో చేస్తున్నామన్నది ప్రధానం. భక్తి శ్రద్ధలతో చేయాలి. అందుకే షిరిడీ సాయిబాబా శ్రద్ధ, సబూరి (సహనం) ముఖ్యంగా అలవడవలసిన సద్గుణాలని చెప్పారు.

చిత్తం శివునిపైనా భక్తి చెప్పులపైనా వుంటే కుదరదు. రాణీ రాసమణీ దేవి అనే జమీందారిణి, తన కాళికాలయంలో పూజ చేసేందుకు ఒక బ్రాహ్మణుడిని పెట్టుకొంది. ఒకసారి పూజ జరుగుతుండగా, ఆ బడుగు పూజారి జమీందారిణి గారిని చాచి లెంపకాయ కొట్టాడు. అంతా ఆగ్రహంతో ఉగ్రులైనారు, జమీందారిణి ఉప్పుతిని బతికే వీడికి ఎంత పొగరు? అని. లెంపకాయలేస్తూ ఆ పూజారి రాణీ గారితో ''దావాల సంగతి ఆలోచించుకోడానికి ఇదా సమయం? అర్చన సమయంలో మనసును అమ్మ (కాళికా మాత) దగ్గరే వుంచాలి'', అని మందలించాడు. నిజంగా రాణిగారు ఆ సమయంలో దావాల సంగతే ఆలోచిస్తూ ఉండడంతో ఆమె సిగ్గుతో మిన్నకుండ వలసి వచ్చింది. అంత సాహసం చేసిన ఆ పూజారి

గదాధరుడు. శ్రీ రామకృష్ణ పరమహంసగా సుప్రసిద్ధులు. జమీందారిణి వుప్పు తిన్నవాడు గనుకనే ఆమె దోవ తప్పకుండా మందలించి సరయిన ఆధ్యాత్మిక మార్గానికి మళ్ళించారు.

నమాజు చేసినా, భజన చేసినా మనసును భగవత్పరం చేయకుండా ఏ ప్రయోజనం వుండదు. ఒకసారి నానక్ (సిక్కు మత స్థాపకుడు) నవాబుగారితో కలసి నమాజు చేయడానికి వెళ్లారు. కాని నమాజు చేయడం లేదు. చివర్లో నానకును చూసి నవాబు "అంతా మోకాళ్ళ పై కూర్చొని నమాజు చేస్తుంటే, మీరు కాలువంచకుండా వున్నారు. ఏమి అపచారం?" అని గద్దించాడు.

"నన్ను మీతో కలసి నమాజు చేయడానికి తీసుకొని వచ్చారు. కాని ఇక్కడ నమాజు చేస్తూ గాంధార దేశంలో గుర్రాల బేరం గురించి ఆలోచిస్తున్నారు. నేనేమని నమాజు చేయాలి"? అన్నారు నానక్.

సరిగ్గా నవాబా సమయంలో అదే ఆలోచిస్తున్నాడు. కనుక మాట్లాడలేకపోయాడు.

ఇంతలో అక్కడున్న ఖాజీ (మతగురువు) 'పోనీ, నాతో కలసి నమాజు చేయకపోయారా'? - అనడిగాడు.

'మీ గుర్రపు పిల్ల దొడ్లో వున్న బోదెలో పడుతుందేమోనన్న ఆరాటంలో మీరున్నారు. నేనేం చేయాలి'? - అన్నాడు నానక్.

ఖాజీ సిగ్గుతో మిన్నకున్నాడు.

శబరి ఏ షోడశోపచారాలు చేసింది? నందనార్ ఏ పూజలు చేశాడు? నిరంతరం దైవాన్ని గురించి వాళ్లుపడిన ఆర్తే వాళ్లపై దైవానుగ్రహాన్ని వర్షింపజేసింది. దైవమే వాళ్లను వెతుక్కుంటూ వచ్చేలా చేసింది.

'అర్చన' నవ విధ భక్తి మార్గాల్లో వొకటి అంటే అది 'భక్తి' మార్గమే కాని పత్రి మార్గం కాదు. భక్తి లేని పూజ పత్రి చేటు - అన్న హెచ్చరికను అర్చన చేసేటప్పుడు మనమంతా గుర్తుంచుకోవాలి.

పూజా కాల విధులు :

24 గంటలను 8తో భాగిస్తే ఎనిమిది దిక్కులకూ ఒక్కొక్క దిక్కుకు 3 గం. చొప్పున వస్తాయి.

ఉదయం 6 గం.లకు (తూర్పుదిశ) - సూర్యనమస్కారాలు, శ్రీరామునికి, వేంకటేశ్వర స్వామికి పూజచేయాలి.

ఉదయం 9 గం.కు (ఆగ్నేయం) శివశక్తులకు, కనకదుర్గ, సుంకాలమ్మల వంటి స్త్రీ దేవతలకు పూజ చేయాలి. దానిని పల్లెలలో జనం అంబల్ల పొద్దు అంటారు. (అమ్మవారల పూజా సమయం)

ఉదయం 12 గం.లకు (దక్షిణం) ఆంజనేయునికి పూజ

మ. 3 గం.లకు (నైరుతి) రాహువుకు పూజ, నాగపూజ

సా. 6గం.లకు (పడమర) శివపూజ

రాత్రి 9 గం.లకు (వాయవ్యం) లక్ష్మీపూజ, పెద్దమ్మ పూజ

రాత్రి 12గం.లకు (ఉత్తరం) వీరభద్ర, విఘ్నేశ్వర, కుమారస్వామి పూజలు

(తెల్లవారు జామున) (ఈశాన్యం) నారాయణునికి, గోవిందరాజస్వామి పూజ, శ్రీ విష్ణువు పూజ

డాక్టర్ పాటిల్ నారాయణ రెడ్డి షోడశోపచారాలకు అధ్యాత్మ పరంగా ఇలా అర్థం చెప్పారు.

తానెవరో, ఎందుకు వచ్చాడో, ఎక్కడికి పోతున్నాడో ఆలోచించడం ధ్యానం. అన్ని కర్మలను విడచి, మనస్సును దైవం పై తీవ్రం చేయడం ఆవాహన. ఆయనే అంతటికీ ఆధారమన్న నిశ్చయజ్ఞానమే ఆసనం. స్వామి పట్ల నమ్రతే పాద్యం. వృత్తి రాహిత్యమే అర్ఘ్యం. అమృత వృత్తియే స్నానం. దయ, సంతోషాదులతో రాగద్వేషాదులను చెడు వాసనల పోగొట్టుట గంధం. జనన మరణ చక్రం నుండి బయట పడాలన్న ఆర్తి అక్షతలతో చేయుపూజ, వడ్లు మొలకెత్తును గాని బియ్యం మొలవవు. పునర్జన్మ రాహిత్యానికి అక్షతలు ప్రతీక. దోష రహితమైన మనస్సు నర్పించడమే పుష్పం. చెడు వాసనలను (సంస్కారాలను) తొలగించుకొనుట ధూపం. తన సంపాదన అంతా స్వామి ఇచ్చినదే నన్న భావనతో వానిది వానికే నన్న సమర్పణ భావం నైవేద్యం. మనః చాంచల్యాన్ని వదిలించుకొని నిశ్చలత సాధించడం ప్రదక్షిణం. 'తత్' తానే అన్న ఎరుక నమస్కారం. మౌనమే స్తోత్రం. సర్వసంతోషమే విసర్జనం (ఉద్వాసన) అని ఉపనిషత్తులు చెబుతున్నాయి.

శ్రీ డి. శేషగిరి రావుగారి ధర్మసందేహాలు అన్న పుస్తకంలో దీనిపై ఇంకా వివరాలు లభిస్తాయి.

షోడశోపచారాలకు శాస్త్రీయంగా వివరణ ఇచ్చే ప్రయత్నం కూడా డాక్టర్ నారాయణ రెడ్డి చేశారు.

ఘంటానాదం శబ్దము రెండు రకాలు. ధ్వని, నాదం. ధ్వని ఒకసారి వినబడి ఆగిపోతుంది. 'న' అంటే ప్రాణం, 'ద' అంటే అగ్ని, ప్రాణాగ్నుల కలయికే నాదం. ఇది అహతం (వినిపించేది), అనాహతం (వినబడనిది) అని రెండు రకాలు. ఘంట వలన కలిగే నాదం మన మనసుపై మంచి ప్రభావం కలిగిస్తుంది. గంట మ్రోగిస్తే దివ్యశక్తులకది ఆహ్వానం. దుష్టశక్తులు తొలగి పోతాయి. ఘంటానాదం ఓంకారమే.

పాద్యం పాద్యమునకు ఉపయోగించు నీళ్ళలో మెట్ట తామర, నేల ఉసిరిక, విష్ణుక్రాంత, గరిక, చామలు వేస్తారు. మెట్ట తామర కఫ వాత హరం, నేల ఉసిరిక పిత్త, కఫ హరం. విష్ణుక్రాంతం కఫ వాత హరం. గరిక వ్రణం, విసర్పిహరం. చామలు కఫ పిత్త హరం. ఇవన్నీ మూలికలే.

అర్ఘ్యం దర్భ, నువ్వులు, యవలు, మినుములు, కొర్రలు, తెల్ల ఆవాలు అర్ఘ్య ద్రవ్యాల్లో వున్నాయి. వీటన్నిటికీ ఔషధ గుణాలున్నాయి.

ఆచమనం ఏలకులు, లవంగాలు, వట్టి వేళ్లు, తక్కోలం మొదలైన ఔషధ గుణం కల వానిని ఆచమనీయ జలంలో వేస్తారు.

స్నానం కర్పూరం, వట్టివేళ్లు, తక్కోలం, ఏలకులు, లవంగాలు - ఇవి స్నాన ద్రవ్యాలు.

గంధం సువాసన గలిగి, చలువ చేయును. రక్త దోషహరం.

పూజాద్రవ్యాలు అర్చనకు వాడే తులసి, మారేడు మొదలైన పత్రి ఔషధగుణం కలవి.

గుంట గలగర, జమ్మి, గరిక, దర్భ పూజకు ఉత్తమం. వానికన్న మారేడు, మారేడు కన్న తులసి ఉత్తమోత్తమం అని నరసింహపురాణం చెబుతోంది.

ఓం నమో శ్రీ నారసింహాయ, మూడవ సంపుటం పుట. 333 లో పేర్కొన్నట్లు అన్న సముద్రంలో నరసింహాలయం లేదు. అలాగే వినుకొండ దగ్గర్లో బట్లపల్లిగానీ, నరసింహాలయంకాని లేవు. పుట – 342, 343 లో పేర్కొన్నట్లు ఆర్. కృష్ణాపురం, యరవాడల్లోనూ, ఆళ్లగడ్డ, కోయిలకుంట్లలలోనూ, ఆదోనిలోనూ నరసింహాలయములు లేవు.

–అరిశెట్టి సాయి ప్రసాద్, గుంటూరు

సామాన్యంగా పరిమళం గల పుష్పాలనే పూజకు వాడతారు. మల్లె, చేమంతి, జాజి, చెంగల్వ, సంపెంగ, పద్మాలు, కలువలు, నంది వర్ధనం, పారిజాతం వంటివి పూజా పుష్పాలు. ఇవన్నీ ఔషధగుణం కలవే. వాసన లేనివి వాడరు కాని మోదుగ, దాసాని, మందార పూలు వాసన లేనివైనా పూజకు పనికి వస్తాయి.

ధూపం సాంబ్రాణి, గుగ్గిలం, దశాంగం (గంధపు పొడి) మొదలైన వాని పొగ క్రిమినాశని, శ్వాస కోశాలకుమంచిది. ఈగలు, దోమలను పారద్రోలును.

దీపం నేతిలో వెలిగించిన దీపపు పొగ, కాంతి కంటికి మంచిది. నేతి దీపం వెలుగు నప్పుడు వెలువడు పొగకు అణుధార్మిక శక్తిని తగ్గించు గుణముందని రష్యాదేశ వైజ్ఞానికులు కనుగొన్నారు.

నీరాజనం కర్పూరం వృక్షజన్యం, నేత్రాలకు హితం, కఫ పిత్త హరం, క్రిమి నాశని, కామ శాంతికరం.

ప్రదక్షిణ వినాయకునికి ఒకటి, సూర్యునికి రెండు, శివునకు మూడు, విష్ణువుకు నాలుగు, రావి చెట్టుకు ఏడు ప్రదక్షిణలు చేయాలని 'బృహత్వచ పరిశిష్టం' చెబుతుంది. నవ మాసాలు నిండిన స్త్రీ నీళ్ల కుండతో నడిచేటప్పుడు ఎంత నెమ్మదిగా నడుస్తుందో అలా నిదానంగా మనస్సు దైవం పై వుంచి ప్రదక్షిణం చేయాలి గాని వెనుక ఎవరో తరుముతున్నట్లు తిరగరాదు.

భావనోపనిషత్తు ఆధారంగా షోడశోపచారాలను డాక్టర్ టి.వి.ఏ. సుబ్రహ్మణ్య శర్మ శ్రీ విద్యా పరంగా, అంతర పూజగా ఇలా వ్యాఖ్యానించారు.

అంతర్యాగం బాహ్యంగా వుండే వాటిని వదలి శరీర గతమైన వానితో చేసే పూజ అంతర పూజ లేక అంతర్యాగం.

జలం పూజకు ముఖ్యం జలం. సత్వగుణం ఎక్కువ ఉండడమే జలం.

ఉపచారం నిత్యం కాని వానిని వదలడమే ఉపచారం. నిత్యమైన బ్రహ్మ పదార్థం పైనే మనసు నుంచి, అనిత్యమైన విషయముల నాలోచించకపోవడం.

అపచారం వేద ప్రమాణానికి విరుద్ధంగా ఆలోచిస్తూ, బ్రహ్మ పదార్థం లేదనుకోవడం అపచారం.

ఆవాహన మనలోని పంచ కర్మేంద్రియాలు, పంచ జ్ఞానేంద్రియాల ద్వారా ఆత్మ ప్రకాశిస్తోందని తెలుసుకొని ఆత్మదేవత నవగాహన చేసికోవడమే ఆవాహన.

ఆసనము ఇంద్రియాదుల ధర్మాలను నిలిపి వేసి, అవన్నీ బ్రహ్మ పదార్థంగా భావించడం ఆసన సమర్పణ.

పాద్యం పరబ్రహ్మ పరాశక్తుల సమైక్య శక్తియే మనందరిలోని ఆత్మ. కామేశ్వరీ, కామేశ్వరుల సమైక్య రూపంలో కుడి పాదం (కామేశ్వరునిది) శుక్ల బిందువు. ఎడమ పాదం (కామేశ్వరిది) రక్త బిందువు, రెండు పాదాలను ఒకేసారి కడిగితే శుక్ల శోణితాల మిశ్రమ బిందువు (సృష్టి కారకం) వస్తుంది. ఈ రహస్యాన్ని తెలుసుకోవడమే పాద్యం.

అర్ఘ్యం అంతరంగంలో వుంది శ్రీ దేవియే అని గ్రహించి, ఆత్మానుసంధానం చేయడమే అర్ఘ్యం.

ఆచమనీయం ఆత్మ శ్రీదేవి రూపం, స్వచ్ఛం. ఈ ఎరుకే ఆచమనం కై ఇచ్చే జలం.

స్నానం మూలాధార చక్రంలోని కుండలినిని మేల్కొల్పి, షట్చక్రాల ద్వారా సహస్రారంలోని బిందువు వద్దకు చేరిస్తే, అమృత వర్షం కురుస్తుంది. అదే స్నానం.

వస్త్రం తన శరీరంలోని తేజస్సు అంతా 16వ చంద్ర కలయైన 'చిత్కల' అని తెలియడం వస్త్రం.

యజ్ఞోపవీతం తనలో గల సుషుమ్న నాడియే బ్రహ్మసూత్రం. (యజ్ఞోపవీతం)

విభూషణం తాను బ్రహ్మన్ని అని, అది కాక మరేమీ కానని సాధకుడు గ్రహించడమే ఆభరణ సమర్పణ.

గంధం సహస్రారంలోని చిత్కల సుగంధం శరీరమంతా చైతన్యంగా వ్యాపిస్తున్నదని గ్రహించడం గంధం

పుష్పం ఇంద్రియాల నుండి మనస్సును మళ్ళించి బ్రహ్మపరం చేయడమే పుష్ప సమర్పణ.

ధూపం ఇంద్రియాలపై అదుపే ధూపం.

దీపం సహస్రారంలోని చిత్కల తేజం తన శరీరమంతటా, బయటా వ్యాపించినట్లు తెలుసుకోవడం దీపం.

నైవేద్యం ఇంద్రియముల ప్రవృత్తిని నివృత్తి చేసి బ్రహ్మాకారవృత్తిలో సాధకుడుండడం నైవేద్యం.

తాంబూలం జాగ్రత్, స్వప్న, సుషుప్తులను తురీయావస్థలో విలీనం చేయడం తాంబూలం.

ప్రదక్షిణం కుండలిని మూలాధారం నుండి సహస్రారానికీ, సహస్రారం నుండి మూలాధారానికి ప్రయాణం చేయడం ప్రదక్షిణం. దీనిని 'అజపారూప హంస' అని అంటారు.

నమస్కారం తాను అంతరంగంలో తురీయావస్థకు చేరడం నమస్కారం.

బలి అహంకార నాశనం బలి.

హోమం బ్రహ్మ పదార్థం ఉందా, లేదా అనే సంశయాన్ని మనస్సు నుండి దగ్ధం చేయడం హోమం.

ధ్యానం జగన్మాత పాదాలలో తను విలీనమైన భావనే ధ్యానం.

అర్చనకు అంతరయాగంలో వాడే పుష్పాలు 15. అవి :

1. మాయా విరోధం 2. అహంకార విసర్జన 3. రాగ త్యాగం 4. మద విసర్జన 5. మోహ విసర్జన 6. దంభ విసర్జన 7. ద్వేష విసర్జన 8. క్షోభ నివృత్తి 9. మాత్సర్య విసర్జన 10. లోభ నివృత్తి 11. అహింస 12. ఇంద్రియ నిగ్రహం 13. దయ 14. క్షమ 15. జ్ఞానం.

అంతర పూజలో పుష్పాలను ఇలా కూడా చెబుతారు:

అహింసా ప్రథమం పుష్పం । పుష్పమింద్రియ నిగ్రహః ॥
సర్వభూత దయా పుష్పం । క్షమా పుష్పం విశేషతః ॥
శాంతి పుష్పం తపః పుష్పం । ధ్యాన పుష్పం తథైవచ ॥
సత్యమష్ట విధం పుష్పం । విష్ణోః ప్రీతికరం భవేత్ ॥

అహింస, ఇంద్రియ నిగ్రహం, భూతదయ, క్షమ, శాంతి, తపస్సు, ధ్యానం, సత్యం ఈ ఎనిమిది పూలతో పూజ విష్ణువుకు చాలా ఇష్టం.

అర్చనా విధి ముందుగా ఇంట్లో ఒక గదిని పూజా గదిగా కేటాయించుకోవాలి. దానిని పవిత్రంగా ఉంచుకోవాలి. అలా వీలు లేని పక్షంలో ప్రశాంతంగా వుండే స్థలాన్ని చూసుకొని, పూజా స్థలంగా పెట్టుకోవాలి. రోజూ ఒక చోటనే పూజ చేస్తుండడం మంచిది.

పూజ చేయడానికి మనం తూర్పు దిక్కుగా గానీ, ఉత్తర దిక్కుగా గానీ తిరిగి కూచోవడం మంచిది. మనం తూర్పుకు తిరిగి కూచుంటే, లౌకిక ప్రయోజనాలకు ఆ పూజ ఎక్కువగా ఫలిస్తుంది. ఉత్తరం ముఖం పెట్టి కూర్చుంటే, ఆముష్మికంగా ఫలిస్తుందని చెబుతారు. దక్షిణ దిక్కుకు తిరిగి కూర్చోవడం పనికిరాదంటారు.

పూజచేసే ముందు కావలసినవి ఆసనం, ఉద్ధరిణి, పంచపాత్ర, పళ్లెం, అంగవస్త్రం, పూలు, పసుపు, కుంకుమ, పత్రి (అవసరమైతే), వక్కలు, తమలపాకులు ఇంకా ఆయా సందర్భాలను బట్టి కావలసిన వస్తువులను పెద్దలనడిగి తెలుసుకోవాలి. ఆసనంగా నల్ల జింక చర్మం ఉత్తమం. అది దొరకడం కష్టం. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా చెప్పినట్లు అరంగుళం ఎత్తు పీటను వాడవచ్చు. ఉత్తనేలపైగాని, బండపైగానీ, గడ్డిపైగానీ, ఆకులు, చిగుళ్ళ పైగానీ కూర్చొని పూజ చేయడం మంచిదికాదు.

పూజా సమయంలో నామాలే గాక స్తోత్రాలు కూడా చదువుకొనే సంప్రదాయం వుంది. 'స్తోత్రం' అనే పదానికి మనం 'స్తుతి' అన్న అర్థం చెప్పుకొంటూ మన కవులు చేసే స్తుతి పద్యాలకూ, ఆది శంకరుల వంటి వారు ఆయా ఆలయాలలో ఆశువుగా చెప్పిన స్తుతి శ్లోకాలకూ ఈ రెంటికే మనం దీనినిప్పుడు అన్వయిస్తున్నాం. కాని దీనికి అసలర్థం వేరే వుంది. యజ్ఞంలో చేయబడే స్తుతి రెండు రకాలు. 1. శస్త్రం. 2. స్తోత్రం. తానేవేద శాఖను అధ్యయనం చేశాడో దానిలో వేరు వేరు చోట్ల

పఠించబడే ఋక్కులను హోత యజ్ఞం చేసే సమయంలో ఒక 'సంఘాతం'గా (సంకలనంగా) కూర్చి, వినియోగిస్తాడు. అలా కూర్చబడిన మంత్ర సముదాయాన్ని 'శస్త్రం' అంటారు. శస్త్రం అంటే బాణం అని వేరే అర్థం వుంది. (బాణాన్ని మంత్ర యుక్తంగా ప్రయోగిస్తే, దానిని అస్త్రం అంటారు.) వేద మంత్ర సముదాయమైన శస్త్రాన్ని పుష్టి అని కూడా అంటారు. పూర్వ సిద్ధమైన మంత్రాలతో వేరు వేరు సవనాలతో (ప్రాతః సవనం, మాధ్యందిక సవనం, తృతీయ సవనం వంటి వానితో) వేరు వేరు దేవతల నుద్దేశించి వేరు వేరు శస్త్రాలను నిష్పన్నం చేస్తుంటారు.

ఇక స్తోత్రం సంగతి. 'సామ్నాస్తుతవీత' - సామల చేతనే స్తోత్రం చేయాలి అని వేదం చెబుతోంది. సామ అంటే గానం. ఋక్కుల యందు ఈ సామలు గానం చేయబడతాయి. సామలను కూర్చే ఋత్వికుని 'సామభృత్' అంటారు.

ప్రస్తుతం ఆలయాలలోనూ, పూజల సందర్భంగానూ చదివే స్తోత్రాలలో ఎక్కువ భాగం అలాంటి 'సామ' గానాలు కాదు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి సంబంధించిన స్తోత్రాలలో కరావలంబస్తోత్రం సుప్రసిద్ధం. దీనిని రచించిన వారు ఆది శంకరాచార్యులవారు. దశావతారాల స్తోత్రాలు చాలా వున్నాయి. అందులో నిగమాంత దేశికులు రచించినది ప్రఖ్యాతి నందింది. గండ భేరుండ నారసింహస్తోత్రం వంటివి కొన్ని వున్నాయి. భాగవతంలో

ఓం నమో శ్రీ నారసింహాయలో ఇచ్చిన 76 నరసింహ నామాల్లో 'ఘోర' శబ్దం లేదు. శ్రీ కృష్ణమాచార్యుల సింహగిరి వచనాల్లో ఈ శబ్దం వాడ బడింది.

–రాజ ఋషి, చెన్నై

నరసింహావతార ఆవిర్భావం తర్వాత, స్వామి హిరణ్య కశిపుని సంహరించి, వచ్చి, సభలో సింహాసనంపై కూర్చుని వుంటే ఆయన ఉగ్ర రూపానికి వెరచి దగ్గరకు రాజాలక పోయిన దేవతలంతా ఆయనను అనేక విధాలుగా స్తోత్రం చేస్తారు. ఎందుకనో కాని ఆ శ్లోకాలకు గుళ్లలో చదివేటంత ప్రచారం రాలేదు. ఆయా గ్రంథాల నుండీ, ప్రసిద్ధ భక్త కవుల రచనల నుండీ సంకలనం చేసిన కొన్ని ప్రఖ్యాతి చెందిన స్తోత్రాలను ఇందులో ఇవ్వడం జరిగింది.

పూజా సమయాలలో పఠించే వానిలో స్తోత్రాలే కాక మంత్రాలుంటాయి. ఇవి గాక హృదయం, అర్గళం, పంజరం, కవచం, మూల మంత్రం, మాలామంత్రం, పల్లవం, పటలం, దండకం వంటివి వున్నాయి.

నిర్మాల్యం పూజ చేసిన పూలు, పత్రి మొదలైనవి ఏ రోజు కారోజు తీసేస్తుండాలి. అలా తీసివేసిన పూజాద్రవ్యాలను 'నిర్మాల్యం' అంటారు. నిర్మాల్యాన్ని బావుల్లో గానీ, పారే నీళ్లల్లో గానీ, తొక్కని చోట్లోగాని వేయాలి. దేవ నిర్మాల్యాన్ని తొక్కడం మంచిది కాదు. ముఖ్యంగా నారసింహ నిర్మాల్యాన్ని తొక్కితే కలిగే ప్రత్యవాయాలను గురించి శాస్త్రం తీవ్రంగా హెచ్చరిస్తూ వుంది.

నిర్మాల్యాన్ని తీసి మనం మన తలపై ధరించినట్లయితే, ఆ తర్వాత అది దేవ నిర్మాల్యం కిందికి రాదు. మనం తలలో పెట్టుకున్న పూలవలె మామూలు సరుకవుతుంది. ఎక్కడ పడినా ప్రమాదం లేదు. ఇది ద్వితీయ పక్షమేగాని నిర్మాల్యాన్ని శ్రద్ధాసక్తులతో పారేనదీ జలాల్లోగానీ, బావిలోగాని వేయడం ఉత్తమ పద్ధతి.

కల్పసూత్ర ప్రకారం పూజా విధానంలో భాగాలు : 1. యాగ మందిర ప్రవేశం (జపం చేసుకునే గదిలోనికి వెళ్లడం) 2. గురుధ్యానం 3. సంకల్పం 4. దేహ రక్షా మందిర పూజ 5. భూత శుద్ధి 6. విఘ్నోత్సారణం 7. న్యాసం 8. పాత్రాసాదనం 9. అర్ఘ్యవిధి 10. గణపతి, సూర్య, విష్ణు, శివ, దేవి పూజలు 11. షడంగార్చన 12. నవావరణపూజ 13. ఆమ్నాయ పూజ 14. ధూప, దీప, నైవేద్యం, నీరాజన, మంత్ర పుష్పాలు 15. కామ కళాధ్యానం 16. హోమం 17. బలి దానం 18. స్తోత్రం 19. సువాసినీ పూజ 20. సామయిక పూజ 21. తత్వశోధనం 22. పూజా సమర్పణ 23. శాంతి స్తవం. ఇది ప్రధానంగా దేవీ పూజ చేసే వారనుసరించే క్రమం. దీనినే స్థూలంగా తీసికొని, షోడశోపచార పూజను రూపొందించి వుంటారనిపిస్తుంది.

దైవారాధన ప్రధానంగా రెండు రకాలు. 1. సమయారాధన 2. కౌలారాధన. సమయాచారంలో సాధకుడు నిత్యనైమిత్తిక కర్మలు నిర్వహిస్తున్నట్లు బయటకు కనిపించినా, అతడి మనసు దైవం పై లగ్నమయి వుంటుంది. ఇది అంతర ఆరాధన. కౌలంలో బాహ్యపూజకు, నియమ నిష్ఠలకూ ప్రాధాన్యం ఉంటుంది. వీరికి విగ్రహరూపం, యంత్రం, మంత్రం, పూజా సామగ్రి మొదలైనవి కావాలి. పరమేశ్వరి, పరమేశ్వరులను (పురుష ప్రకృతులను) సమంగా భావించి ఆరాధించడం సమారాధన. 'సమారాధన' అంటే ప్రస్తుతం అందరినీ పిలచి భోజనాలు పెట్టడం అనుకుంటున్నారు.

సమారాధన చేసే వారికి 'నాదం' వినబడుతుంది. మూలాధారం నుండి బయలుదేరి అనాహతంలో ఆవిర్భవించే సంగీత ధ్వనియే నాదం. పరా, పశ్యంతీ, మధ్యమా, వైఖరీ-అనేవి నాలుగూ నాదానికి నాలుగు ముఖాలు. భగవత్ చైతన్యం నాద బిందు కలాతీతం. ఆ

చైతన్యంలో మనసును లయం చేస్తే పరమ శాంతంతో కూడిన ఆనందం లభిస్తుంది. ఆ స్థితి నందుకొనే సాధనలే ఇవన్నీ.

మరీచి మహర్షి తన విమానార్చన కల్పంలో భాగవతారాధనం నాలుగు రకాలని చెప్పాడు. 1. జపము 2. హోమము 3. అర్చనము 4. ధ్యానము. ఆచార్యవర్యునిచే ఉపదేశింప బడిన మంత్రాన్ని విధి విధానంగా మంత్ర దేవతలను ధ్యానిస్తూ జపించడం జపం. ఆయా మంత్రములకు 'స్వాహా' శబ్దం చేర్చి అగ్ని యందు హవ్యమువ్రేల్చి హుతం చేయడం హోమం. గృహంలో గానీ, ఆలయంలో గానీ ఆగమశాస్త్రం ప్రకారం ప్రతిష్ఠింపబడిన విగ్రహాదుల పూజ అర్చనం. అష్టాంగ యోగ మార్గంలో పరమాత్ముని ధ్యానించుట ధ్యానం. 'తేష్వర్చనం సర్వార్థ సాధనం స్యాత్' అన్నట్లుగా వీనిలో అర్చనమే సర్వార్థ సాధకమని మహర్షుల అభిప్రాయం. 'నన్నారాధించిన వానికి ఇహ, పర సుఖాలు లభిస్తాయి', అని భాగవతంలో భగవానుడు చెప్పడం అర్చన ప్రాశస్త్యాన్ని తెలుపుతుంది. మిగిలిన మూడు మార్గాల కన్న సామాన్యులు అనుసరించేందుకు ఇది సులభమైంది. కలియుగంలో అర్చామార్గమే ఎక్కువ మందికి అనుసరణీయంగా వుంది.

సేవ

దాసత్వంలో దైవాన్ని యజమానిగా భావించి భక్తుడు నిరహంకార బుద్ధితో ప్రపత్తి తత్వంతో సేవిస్తాడు. సేవలో అదే నిరహంకార భావన, ప్రపత్తితత్వం ఉన్నాయి. అయితే దాసుడు తన యజమానినే సేవిస్తాడు. కాని అందర్ని దైవంగా (యజమానిగా) భావించి చేసేది సేవ. అందుకే శ్రీ వివేకానంద సేవా భావంతో సాధన చేసేందుకు శ్రీ రామకృష్ణ మఠాన్ని స్థాపించారు.

మానవుని మానవుడని భావించి చేసేది సేవకాదు. ప్రతి మానవుడు మాధవుడేనని భక్తి భావంతో సేవించడమే సేవ. నవ విధ భక్తి మార్గాలలో సేవ వొకటి కావడానికి ఈ దృక్పథమే కారణం. తానెవరికి సేవ చేస్తున్నాడో అతడిని తన సాయంతో ఉద్ధరిస్తున్నా ననుకొంటే అది సేవకాదు. తనకు సేవ చేసే అవకాశాన్ని ప్రసాదించి, స్వామి ఆ రూపంలో (ఆ బిచ్చగాని రూపంలోనో, అతిథి రూపంలోనో, అనాథ బాలుని రూపంలోనో, ముసలి ఆవుల రూపంలోనో, తన సాయమందుకొనే జీవి రూపంలోనో) తనను అనుగ్రహిస్తున్నాడని నమ్మి సేవచేసి నప్పుడే అది సేవ అవుతుంది. శరీర అవయవాలతో మనం పనులు చేస్తాం కాని అవి 'పనులు' కావు. మనసుతో చేసిందే క్రియ. ఉదాహరణకు ఒకడు తన కుమార్తెను ముద్దు పెట్టుకొంటున్నాడు. తన భార్యను ముద్దు పెట్టుకుంటున్నాడు. తన తల్లిని ముద్దు పెట్టుకుంటున్నాడు. మనసును బట్టి మారే ఆ క్రియలలోని అనుభూతులలోని వ్యత్యాసం ఏమిటో చేష్టను బట్టి చూసే బయటి వానికి తెలియదు. కనుక ఇతరులకు ఉపకారం చేయడం 'సేవ' కిందికిరాదు. అందులోని భక్తి భావనే దానిని సేవగా మార్చగలుగుతుంది. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా నోటితో నామం, చేతులతో సేవ అనే నినాదం ఇచ్చారు. అయితే అప్పుడు నీ మనస్సు ప్రేమతో నిండి వుండాలి. నీవు సేవ చేస్తున్నది సాక్షాత్తు భగవానునికే నన్న గ్రహింపు నీలో కల్గించేది ఆ ప్రేమ భావనే. 'సర్వం ఖల్విదం బ్రహ్మ' (అంతటా నిండివుంది ఆ పరమాత్మే) అన్న గ్రహింపు కలగనిదే నీలో ఆ ప్రేమ నిండదు. ప్రతి ఫలాన్ని ఆశించని సేవనే నిష్కామ సేవ అంటారు. నిష్కామ సేవే ముక్తికి బాట. సేవ చేస్తే పుణ్యం వస్తుంది అన్న ఆలోచన నీకుంటే అది నిష్కామ సేవ కాదు. నిష్కామ సేవలో ఏ ఆశా, ఆసక్తీ వుండవు. కేవలం ధర్మనిష్ఠ వుంటుంది. పుణ్యాన్ని ఆశించి

చేసేది సేవ కాదు బేరమే. నీవు చేసిన సేవకు కూలీని సొమ్ము రూపంలో కాక పుణ్యం రూపంలో ఆశిస్తున్నావని దాని అర్థం. అలాగే, కీర్తి కోసం, ప్రచారం కోసం చేసేది కూడా కూలి పనే కాని సేవ కాదు. నవ విధ భక్తి మార్గాల్లోని సేవకూ, మనం మామూలుగా చూసే సమాజ సేవకూ వ్యత్యాసం ఎక్కడ వుంది? భావనలోనే. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా చెప్పే 'చేతులతో సేవ' భక్తి మార్గమే కాని సోషల్ సర్వీస్ కాదు. స్వామి సేవను ఎంతో ఉదాత్తస్థాయికి చేర్చారు.

ఆత్మలో ఎరుక

తనక్కనుపించేదంతా పరమేశ్వర స్వరూపమనే భావనే తనను నిష్కామ సేవా మార్గంలో నడిపిస్తుంది. ఆ భావన దృఢమై, కేవలం ఆలోచనో, ఆదర్శమో కాక అనుభూతి పూర్వకం కావాలి.

మనసులోనూ, చిత్తంలోనూ, బుద్ధిలోనూ, అహంకారంలోనూ కలిగే ఎరుకకు పరిమితులున్నాయి. ఇంద్రియాల అదుపులో వున్న అనుభవాలనే అవి స్వీకరిస్తుంటాయి. అట్టి అనుభవాల ఆధారంగానే వర్తిస్తుంటాయి. కాని, ఆత్మలో ఎరుక ఇంద్రియాతీతం. దానికి ఎట్టి పరిమితులూ లేవు. ఇంద్రియాల ద్వారా లభించే జ్ఞానమంతా అసత్తే. నిరాకరించవలసినదే. ఇంద్రియాతీతమైన అంతర్దర్శనంలో ఎరిగే ఆత్మతత్వం సత్తు. తన బిడ్డపై ప్రేమగానీ, తన భార్యపై ప్రేమగానీ తన ఇంద్రియాల ప్రభావం వల్ల కలిగేదే. బిచ్చగానిని 'కన్ను' బిచ్చగాడిగానే చూస్తుంది. దాని పరిమితి అది. మనస్సు ఎంత ఉదాత్తంగా స్పందించినా దాని పొరలలోపల వచ్చింది బిచ్చగాడే నన్న స్ఫురణ కంటి ద్వారా గ్రహించినది కదలాడుతూనే వుంటుంది. ఇదే ఇంద్రియాల వల్ల వచ్చిన జ్ఞానం. దానిని ఆధారంగా చేసికొని మనసు ఏర్పరచుకొనేది

ఇంద్రియాల వల్ల కలిగే ఎరుక. బిచ్చగానిని బిచ్చగానిగా కాక తననను(గహించ వచ్చిన స్వామినిగా ఎరుగ గలగడం ఇంద్రియాతీత జ్ఞానం. ఇది ఊహ గానీ ఆలోచన గానీ, ఆదర్శంగానీ కారాదు. అనుభూతి కావాలి. కనుక అలాంటి అతీంద్రియ అంతర్దర్శనం ఇంద్రియాల ద్వారా కాక ఇంద్రియాలపై అదుపు ద్వారా వస్తుంది. ఇంద్రియాలు నీకు తెలిపే జ్ఞానాన్ని నీవు తీసికొంటే నీవు ఇంద్రియాలకు అధీనుడివి. అలాకాక నీవు చూడమన్న విధంగా నీ కన్ను సృష్టి అంతటా భగవద్దర్శనం చేయగలగాలి. నీకు ఇంద్రియాలు అధీనమైనా యనడానికి అదే గుర్తు. అదే సాధన పరమార్థం. అట్టి సాధనకు లభించే అమృతంతో సమానమైన ఫలం ఆత్మలో ఎరుక.

సంకీర్తన

ఎప్పుడు మనకు అలాంటి ఇంద్రియ నిగ్రహం కలుగుతుందో అప్పుడు మనపై కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యాల పెత్తనం పోతుంది. ఇక మన మనస్సులోకి భగవంతుని గురించిన ఆలోచన తప్ప మరియే యితర ఆలోచనలూ రావు. కన్ను దేనిని చూసినా అది పరమాత్మ రూపంగానే వుంటుంది. చెవి ఏ శబ్దాన్ని విన్నా అది ప్రణవ నాదంగానే వినబడుతుంది. మన ఇంద్రియాలలో ఏదీ భగవదర్పితం కాని పని చేయదు. అలా భగవంతుని రూపాన్ని, ప్రేమ స్వరూపాన్ని తనలో నిల్పుకొని, ఆయన నామాన్ని గానం చేయడమే సంకీర్తన. అంతటా నిండి వున్నది పరమాత్మతత్వమే నన్న సమ్యక్ భావనతో చేసే కీర్తనే సంకీర్తన. అన్నమయ్య, త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు, కబీరు, మీరా - ఇలా ఎందరో మన సమీప గతంలో సంకీర్తనతో తరించారు. సంకీర్తనలో దైవంతో తాను పొందే తాదాత్మ్య భావం ఉట్టి పడాలి. ''ఒక్కొక్కసారి భజన చేసే వాళ్ళు తరువాత వచ్చేది ఏ రాగం?

ఏ తాళం? ఏ కీర్తన? ఇలా చూచుకొంటుంటారేగానీ, భావాన్ని పట్టించుకోరు. అలా కాదు. నీ నోట కీర్తన, నీ గొంతులో భక్తి భావం-రెండూ ఒకేసారి పలుకుతుండాలి''-అంటారు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా. 'యత్ర మద్భక్తా గాయంతి తత్ర తిష్ఠామి నారద' (ఎక్కడ నా భక్తులు గానం చేస్తుంటారో నేనక్కడ వుంటాను నారదా!) అని స్వామి చెప్పింది అటువంటి సంకీర్తన సంగతే. అంతేకాని, పాడేవన్నీ కీర్తనలు కావు. 'నాశ్లీలం కీర్తయేత్' అశ్లీలాన్ని కీర్తించరాదు.

అమ్మవారిని కాళిదాసు ఓంకార పంజర శుకీం ఉపనిషదుద్యానకేళి కలకంఠీం ఆగమవిపిన మయూరీం.. అన్నాడు. (ఓంకారమనే పంజరంలో వుండే చిలుక. ఉపనిషత్తులనే ఉద్యానంలో ఆడిపాడే కోయిల. వేదాలనే అడవిలో నాట్యమాడే నెమలి) అమ్మ కలకంఠి. కమ్మని కంఠం కలది. ఇక్కడ చిలుక చేసే ధ్వని అగ్ని మండలనాదం. కోయిల కంఠం అనాహతనాదం. బ్రహ్మరంధ్రం నుండి వెలువడేనాదం మయూరధ్వని అని నాదబిందూపనిషద్ చెప్పిన దానిని కాళిదాసు స్తుతి ధ్వనిస్తోంది.

భజన కీర్తనల్లో రాగచ్ఛాయ వుంటే శ్రావ్యంగా వుంటుంది. అంతవరకే. కాని అందులో భక్తి రసం కూడా నిండితే అది హృద్యమవుతుంది. భవతారకమవుతుంది. నారద మహర్షి అలాటి సంకీర్తనావతారం. ఆయన సంకీర్తన తను తరించేందుకా? కాదు, అందర్నీ తరింప చేసేందుకు. హరికథలు, భజనలు, బతకమ్మ పాటలు మొదలైనవన్నీ భక్తితో రంగరించబడి సంకీర్తన క్రిందికే వస్తాయి.

చింతనం

భగవత్కృప వలన తనకు లభించిన ఎరుకను పదే పదే మననం

